


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 62 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | శనివారం 8 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 62 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | SAT 8 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# బ్యాంకుల ప్రైవేటీకరణ సరైనదే..
# జాతీయాకరణతో ఒరిగిందేం లేదు



పెన్ పవర్ డెస్క్:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను మరింత ముందుకు తీసుకెళ్లాలని తాజాగా ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. అలా చేయడం వల్ల జాతీయ ప్రయోజనాలు దెబ్బతినవని స్పష్టంగా తెలిపారు. ఢిల్లీ యూనివర్సిటీలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వజ్రోత్సవ ముగింపు సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె.. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయం అనుకున్నంత మేలు చేయలేకపోయిందని వ్యాఖ్యానించారు. జాతీయాకరణ వల్ల ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్య రంగాలకు రుణసదుపాయం వంటి కార్యక్రమాలకు ఊతమొచ్చింది. అయితే ప్రభుత్వ నియంత్రణలో వ్యవస్థ అనర్థంగా, అప్రొఫెషనల్‌గా మారిందని సీతారామన్ చెప్పారు. 50 ఏళ్ల జాతీయాకరణ తర్వాత కూడా లక్ష్యాలు సరిగా నెరవేరలేదని చెప్పుకొచ్చారు ఆర్థిక మంత్రి. కానీ బ్యాంకులను ప్రొఫెషనల్‌గా నిర్వహించడం ప్రారంభించిన

వివరాలు 2లో..



## అనంతపురం జిల్లాలో మంత్రి నారా లోకేశ్ కు ఘనస్వాగతం

- అనంతపురం జిల్లాలో మంత్రి లోకేశ్ రెండు రోజుల పర్యటన ప్రారంభం
- పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రికి ఘన స్వాగతం
- స్వాగతం పలికిన వారిలో మంత్రి పయ్యావుల, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- రోడ్డు మార్గంలో కళ్యాణదుర్గం బయలుదేరిన నారా లోకేశ్
- దారి పొడవునా ప్రజలను పలకరించి అర్జీలు స్వీకరణ
- ధర్మవరంలో గజమాలతో స్వాగతం పలికిన తెలుగు యువత

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనంతపురం జిల్లాలో తన రెండు రోజుల పర్యటనను శుక్రవారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకు న్నారు. అక్కడ ఆయనకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ సహా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా

వివరాలు 2లో..

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ... రూ. లక్ష కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం



- ఏపీకి భారీగా తరలివస్తున్న పెట్టుబడులు
- 12వ SIPB సమావేశంలో కీలక నిర్ణయాలు
- మొత్తం రూ.1,00,099 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- ఈ పెట్టుబడుల ద్వారా 84,030 మందికి ప్రత్యక్ష ఉపాధి
- వివిధ రంగాల్లో 26 కొత్త పరిశ్రమల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- ఏఎమ్‌జీ మెటల్స్, ఇండిచిప్ సెమీ కండక్టర్స్ నుంచి భారీ పెట్టుబడులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం, రూ. 1,01,899 కోట్ల విలువైన 26 పారిశ్రామిక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది.

వివరాలు 2లో..

# మెగా సిటీలుగా ఆ మూడు నగరాలు...
# మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

- రూ.1,01,899 కోట్ల విలువైన 26 పరిశ్రమలకు రాష్ట్ర పెట్టుబడుల బోర్డు ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 85,570 మందికి ఉపాధి అవకాశాలు
- గత 16 నెలల్లో మొత్తం రూ. 8 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్న ప్రభుత్వం
- ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు సీఎం ఆదేశం
- విశాఖ, అమరావతి, తిరుపతిలను మెగా సిటీలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో భారీ పెట్టుబడుల సదస్సు నిర్వహణకు సన్నాహాలు





పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం, రూ. 1,01,899 కోట్ల విలువైన 26 పారిశ్రామిక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ భారీ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 85,570 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**అధికారులకు సీఎం కీలక ఆదేశాలు**

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా (గ్రౌండ్ అయ్యేలా) చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి" అని ఆయన ఆదేశించారు.

గత ప్రభుత్వ హయాంలో భూములు కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించాలని, నిర్మాణంలో పురోగతి లేకపోతే వాటి అనుమతులు రద్దు చేయాలని సీఎం తేల్చిచెప్పారు. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ల తయారీ వంటి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు

వివరాలు 2లో..

## వందేమాతరం ఒక మంత్రం.. తరతరాలకు స్ఫూర్తి

- వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఈ సందర్భంగా స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన ప్రధాని
- వందేమాతరం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని వ్యాఖ్య
- దేశవ్యాప్తంగా ఏడాది పాటు కొనసాగనున్న వేడుకలు
- పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు డిజిటల్ పోర్టల్ ప్రారంభం

వివరాలు 2లో..



## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు
## ఈ విషయాన్ని జెన్ జీ యువతకు వివరిస్తా

- మోదీ ఎన్నికలు దొంగిలించి ప్రధాని అయ్యారని రాహుల్ సంచలన ఆరోపణ
- ఈ నిజాన్ని దేశ యువతకు ఆధారాలతో వివరిస్తానని ప్రకటన
- నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ
- ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ
- మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం

వివరాలు 2లో..

## ఏపీలో తెలంగాణకు చెందిన 'ప్రీమియర్ ఎనర్జీస్' వేల కోట్ల పెట్టుబడి

- సోలార్ రంగంలో ఏపీకి తరలివచ్చిన భారీ పెట్టుబడి
- రూ.5,942 కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేయనున్న ప్రీమియర్ ఎనర్జీస్
- నెల్లూరు జిల్లా నాయుడుపేటలో సోలార్ సెల్, వేఫర్ తయారీ ప్లాంట్
- ప్రత్యక్షంగా 3,500 మందికి ఉద్యోగ అవకాశాలు
- రికార్డు సమయంలో 269 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం
- దేశంలోనే కీలక సోలార్ తయారీ హబ్‌గా ఏపీ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగంలోకి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. తెలంగాణకు చెందిన ప్రముఖ సౌరశక్తి పరికరాల తయారీ

వివరాలు 2లో..

## ఏసీఏ కీలక నిర్ణయం.. విశాఖ స్టేడియంలోని ఒక వింగ్‌కు శ్రీ చరణి పేరు

- ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని కీలక ప్రకటన
- శ్రీ చరణికి రూ. 2.5 కోట్ల నగదు, గ్రూప్ 1 ఉద్యోగం
- కడపలో ఇంటి స్థలం కేటాయింపుపై సీఎం హామీ
- త్వరలో మహిళా క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తామన్న ఏసీఏ
- ఉండవల్లిలో సీఎం చంద్రబాబుతో శ్రీ చరణి భేటీ



పెన్ పవర్ డెస్క్:వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ సభ్యురాలైన ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెటర్ శ్రీ చరణికి అరుదైన గౌరవం దక్కింది. విశాఖపట్నంలోని క్రికెట్ స్టేడియంలో ఒక వింగ్‌కు ఆమె పేరు

వివరాలు 2లో..

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా... రూ. 2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం

- మహిళల ప్రపంచకప్ విజేత శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు
- రూ. 2.5 కోట్ల నగదు, గ్రూప్-1 ఉద్యోగం, కడపలో ఇంటి స్థలం ప్రకటన
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ రాజ్
- గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన మంత్రులు, ఏసీఏ పెద్దలు
- కడపలో శ్రీచరణికి ఘన సన్మానం.. భారీ ర్యాలీకి ఏర్పాట్లు

పెన్ పవర్ డెస్క్:మహిళల వన్డే ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగమ్మాయి, క్రికెటర్ శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఆమెకు రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం,



వివరాలు 2లో..

## పరకామణి దోషులకు జైలు తప్పదు
### కరుణాకర్ రెడ్డిపై భానుప్రకాశ్ రెడ్డి ఫైర్

- శ్రీవారి ఖజానాను కరుణాకర్ రెడ్డి అండ్ కో దోచుకున్నారన్న భానుప్రకాశ్ రెడ్డి
- దొంగలతో లోకాయుక్తలో రాజీ చేస్తారా అని ప్రశ్న
- బహిరంగ చర్చకు రావాలని కరుణాకర్ రెడ్డికి సవాల్

పెన్ పవర్ డెస్క్:టీటీడీ పరకామణి కేసులో దోషులు కచ్చితంగా జైలుకు వెళతారని, శ్రీవారి ఖజానాను దోచుకున్న మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఆయన బృందాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి



వివరాలు 2లో..

## ఆ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా ఉద్యమం



- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న వైసీపీ
- ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలకు నిర్ణయం
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పిలుపు
- నిరసన ర్యాలీల పోస్టర్‌ను విడుదల చేసిన నేతలు
- జగన్ తెచ్చిన కాలేజీలపై కక్ష సాధింపు తగదన్న అంబటి

వివరాలు 2లో..




## బాబు చెబుతున్నది రైతులు అర్థం చేసుకుంటున్నారా ?

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొంతకాలంగా రైతులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. రైతాంగం మేలు కోరుతూనే ప్రజల ఆరోగ్యం కూడా దృష్టిలో పెట్టుకుని ఆయన సూచనలు చేస్తున్నారు. కేవలం అధిక దిగుబడి మాత్రమే లక్ష్యం కాకుండా ఇతర విషయాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. నిజానికి వ్యవసాయ పద్ధతులు చాలా కాలంగా మారిపోయాయి. రసాయన ఎరువులు వాడుతున్నారు. అది అవసరం అనివార్యం అని అంటున్నారు. అయితే పండించిన పంట మార్కెట్ కూడా చేయాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో అందరికీ అవసరం అయిన రసాయన ఎరువులు సరఫరాలో తేడా వస్తే రైతులు ఆందోళన చేస్తున్నారు.

**సేంద్రియ విధానం :**
రైతులు తమ పంటలలో సేంద్రీయ ఎరువులు వాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సభలు సమావేశాలలో చెబుతూ వస్తున్నారు. తాజాగా ఆయన ఆచార్య ఎన్ జీ రంగా జయంతి వేడుకల సందర్భంగా విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో మరోసారి ఇదే విధమైన హిత బోధ చేశారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు పంటలకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**కొన్ని దేశాలు నో :**
ఏపీ నుంచి ఇతర దేశాలకు పంటలు ఎగుమతి చేయాలంటే వారు తీసుకోవడానికి ఇష్టపడటం లేదని చంద్రబాబు కీలక అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మనం పండించిన పంటలను కొన్ని దేశాలు దిగుమతి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు అని ఆయన చెప్పుకొచ్చాఉర్. అందుకు కారణం రసాయన ఎరువుల వాడకమే అని ఆయన అసలు విషయం చెప్పారు. అందువల్ల రైతులు సేంద్రియ విధానంలోకి మారాలని ఆయన సూచించరు. అంతే కాదు మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్భోదించారు.

**రైతుల పక్షమే :**
ఏపీలో కూటమి ప్రభుత్వం రైతుల పక్షమే ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పిస్తున్నామని చెప్పారు. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీని కూడా ఇస్తున్నామని, మిగిలిన వారికి 50 నుంచి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని ఆయన వివరించారు. కౌలు రైతులు అధైర్య పడొద్దని ఆత్మహత్యలు చేసుకోవద్దని బాబు కోరారు. వారిని కూడా కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని బాబు వెల్లడించారు.

**సీమలో కొత్త సీన్ :**
ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరవు మీద ప్రత్యేక దృష్టి పెట్టి దాదాపుగా దానిని నిర్మూలించే విధంగా చర్యలు తీసుకున్నామని చంద్రబాబు చెప్పారు. సమర్ధ నీటి నిర్వహణతో పాటు, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95 శాతం నిండాయని బాబు చెప్పారు. అయితే గత ప్రభుత్వంలో రిజర్వాయర్ల గేట్లను కూడా నిర్వహించలేకపోయారని ఆయన విమర్శించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జలాశయాలను పూర్తిచేశామని చెప్పారు అలాగే రాయలసీమలో కరువును జయించామని వెల్లడించారు.

## మెగా సిటీలుగా ఆ మూడు నగరాలు...
# మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

- మొదటి పేజీ తరువాయి
ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో 15 పారిశ్రామిక జోన్లు ఏర్పాటు చేసి, క్లస్టర్ల వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించి, పెట్టుబడులు చేజారకుండా చూడాలన్నారు. "కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు ఆలస్యమైనా, రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఇవ్వాల్సినవి వెంటనే అందించి పరిశ్రమలను నిలబెట్టాలి" అని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక అవసరాల కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధంగా ఉంచాలని, ప్రైవేటు భూ యజమానులు పరిశ్రమలకు భూములిచ్చేందుకు ముందుకొస్తే వారిని ప్రోత్సహించాలని తెలిపారు.

**మూడు మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు**
రాష్ట్రంలో మూడు మెగా సిటీలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యాన్ని సీఎం పునరుద్ఘాటించారు. "అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను, అలాగే అమరావతి, తిరుపతి నగరాలను మెగా సిటీలుగా అభివృద్ధి చేయాలి. అమరావతికి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతిలకు కూడా వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ నగరాలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు కేంద్రాలుగా తీర్చిదిద్దాలి" అని సీఎం అన్నారు. మున్సిపల్, పరిశ్రమలు, ఐటీ, పర్యాటక శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ నగరాలను నివాసయోగ్యంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖకు మరిన్ని కంపెనీలు రానున్నాయని, వాటికి అవసరమైన భూ లభ్యత ఉండేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు కానున్న నేపథ్యంలో, వాటి అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తామని ప్రకటించారు.

**పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి**
ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పెట్టుబడుల సదస్సును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమలకు వెంటనే శంకుస్థాపనలు చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సహా ఇతర మంత్రులు వివిధ జిల్లాల్లో ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. తాను ఇటీవల జరిపిన విదేశీ పర్యటనల్లో పలువురు పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించానని, వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు, సదస్సుకు హాజరయ్యేందుకు సుముఖత వ్యక్తం చేశారని వివరించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు.
ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వందేమాతరం ఒక మంత్రం.. తరతరాలకు స్ఫూర్తి

భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది పాటు జరిగే ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వందేమాతరం స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. ఈ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నవంబర్ 7 ఒక చారిత్రకమైన రోజు. వందేమాతరం 150 ఏళ్ల మహోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భం కోట్లాది మంది భారతీయులలో కొత్త స్ఫూర్తిని, శక్తిని నింపుతుంది. వందేమాతరం అనేది కేవలం ఒక పదం కాదు, అది ఒక మంత్రం, ఒక శక్తి, ఒక కల, ఒక సంకల్పం. ఇది మనల్ని మన చరిత్రతో అనుసంధానిస్తుంది. మన ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మనం సాధించలేని కల ఏదీ లేదని గుర్తుచేస్తుంది" అని తెలిపారు. మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఆయన నివాళులర్పించారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. "ప్రాణత్యాగం చేసిన వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చివరిగా పలికిన మాట వందేమాతరం అయి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి భారతీయులందరినీ ఏకం చేయగల శక్తి వందేమాతరానికి ఉంది" అని ఆయన అన్నారు. పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు ఒక డిజిటల్ పోర్టల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.
ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 9:50 గంటలకు దేశవ్యాప్తంగా ప్రజలు ఉన్నచోటనే సామూహికంగా వందేమాతరం పూర్తి గీతాన్ని ఆలపించారు. పాఠశాలలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో పౌరులు ఉత్సాహంగా పాల్గొని ఢిల్లీలోని ప్రధాన కార్యక్రమంతో గొంతు కలిపారు.

**చారిత్రక నేపథ్యం**
1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినాన బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించారు. ఆయన రాసిన ప్రఖ్యాత నవల 'ఆనందమఠం'లో భాగంగా ఈ గీతం తొలిసారిగా 'బంగదర్శన్' అనే పత్రికలో ప్రచురితమైంది. మాతృభూమిని శక్తికి, సౌభాగ్యానికి ప్రతీకగా వర్ణించిన ఈ గీతం, అనతికాలంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమానికి ప్రధాన నినాదంగా మారింది. భాషా, ప్రాంతీయ భేదాలను అధిగమించి జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. 19వ శతాబ్దపు బెంగాల్ మేధావులలో ఒకరైన బంకించంద్ర ఛటర్జీ ఆధునిక భారత జాతీయవాద స్ఫూర్తిని రగిలించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఉత్సవాలు 2026 నవంబర్ 7 వరకు కొనసాగుతాయి.

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా...
## రూ. 2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం

- మొదటి పేజీ తరువాయి
సొంత జిల్లా కడపలో 1,000 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఏపీ సీఎంఓ ట్వీట్ చేసింది. అలాగే మంత్రి లోకేశ్ కూడా ఈ విషయమై 'ఎక్స్' వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "శ్రీచరణి అచంచల అంకితభావం ఆంధ్రప్రదేశ్‌ను గర్వపడేలా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె అద్భుతమైన విజయాన్ని గ్రూప్-1 ప్రభుత్వ ఉద్యోగం, రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, కడపలో నివాస స్థలంతో సత్కరిస్తుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది" అంటూ మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. అంతకుముందు శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో శ్రీచరణిని అభినందించిన చంద్రబాబు, ప్రపంచకప్ గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. మహిళా క్రీడాకారులకు శ్రీచరణి ఆదర్శంగా నిలిచారని, ఎంతోమందికి స్ఫూర్తినిస్తారని కొనియాడారు. ప్రపంచకప్ గెలిచిన ఆనంద క్షణాలను శ్రీచరణి సీఎం, మంత్రితో పంచుకున్నారు.
ఈ సందర్భంగా శ్రీచరణి మాట్లాడుతూ... ప్రపంచకప్ గెలిచిన తర్వాత దేశ ప్రజలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు చూపిస్తున్న అభిమానానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తన కుటుంబం అందించిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని, ముఖ్యంగా తన మామ తనను క్రికెట్ ఆడేందుకు ఎంతగానో ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో శిక్షణ పొందానని చెప్పారు. ఈ విజయం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు ఆయన భవిష్యత్ కార్యాచరణపై విలువైన సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఇక, ఇవాళ సాయంత్రం కడపలో ఏసీఏ, కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీచరణికి భారీ సన్మాన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా ఉద్యమం

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 'కోటి సంతకాల' సేకరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టి, ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిరసన ర్యాలీలకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నేతలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు, టీజేఆర్ సుధాకర్ బాబు, దొంతిరెడ్డి వేమారెడ్డి, మనోహర్ రెడ్డి, వంగవీటి నరేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయం చాలా దురదృష్టకరం. మాజీ సీఎం జగన్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మెడికల్ కాలేజీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష కట్టడం సరికాదు" అని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం పేద విద్యార్థులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఆరోపించారు. "ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది. ఇందులో భాగంగానే కోటి సంతకాల సేకరణ చేపడుతున్నాం. ఈ నెల 12న అన్ని నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించి కూటమి ప్రభుత్వానికి కళ్లు తెరిపిస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

## పరకామణి దోషులకు జైలు తప్పదు

- మొదటి పేజీ తరువాయి
తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. దొంగను దాతగా, దొంగతనాన్ని కానుకగా మార్చిన వారు ఇప్పుడు నీతిమంతుల్లా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
పరకామణిలో జరిగిన అక్రమాలపై కరుణాకర్ రెడ్డి అండ్ కో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని భానుప్రకాశ్ రెడ్డి ధ్వజమెత్తారు. "పరకామణి విషయంలో దొంగలను వెంటబెట్టుకుని లోకాయుక్తకు వెళ్లి కరుణాకర్ రెడ్డి ఎలా రాజీ చేస్తారు? ఆనాడు దీనికి సంబంధించిన తీర్మానాలపై సంతకాలు చేసింది మీరు కాదా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ వ్యవహారంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.
"శ్రీనివాసుడు ఇప్పుడు ఉగ్ర నరసింహుడిగా మారారు. తన ఖజానాకు కన్నం వేసిన కరుణాకర్ రెడ్డి బృందాన్ని శ్రీవారు కచ్చితంగా శిక్షిస్తారు. వడ్డీకాసుల వాడు.. వడ్డీతో సహా వారి నుంచి వసూలు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి" అని భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. పరకామణి అనేది అత్యంత సున్నితమైన అంశమని, కరుణాకర్ రెడ్డి చెబుతున్న అబద్ధాలను భక్తులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బ్యాంకుల ప్రైవేటీకరణ సరైనదే.. జాతీయీకరణతో ఒరిగిందేం లేదు

- మొదటి పేజీ తరువాయి
తర్వాత వాటి లక్ష్యాలు మరింత ఫలవంతంగా నెరవేరుతున్నాయన్నారు.
ప్రైవేటీకరణతో సామాజిక లక్ష్యాలు సడలిపోతాయని ఉన్న అభిప్రాయాన్ని ఖండిస్తూ ఆమె.. బ్యాంకులు ప్రొఫెషనల్‌గా మారినా లేదా ప్రైవేటు రంగంలోకి వెళ్లినా, ప్రజలందరికీ బ్యాంకింగ్ సేవలు అందించాలనే లక్ష్యం దెబ్బతింటుందనే మాట సరైంది కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె గతంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎదుర్కొన్న 'ట్విన్ బెలెన్స్ షీట్' సమస్యను ప్రస్థావించారు. 2012%-%13లో ఏర్పడిన ఆర్థిక సమస్యలను సరిదిద్దడానికి తాము చాలా కాలం కష్టపడాల్సి వచ్చిందన్నారు. బోర్డు ఆధారిత నిర్ణయాలతో నడిచే ప్రొఫెషనల్ బ్యాంకులు జాతీయ ప్రయోజనాలను, వ్యాపార ప్రయోజనాలను సమర్థవంతంగా సాధించగలవని ఆమె అన్నారు. అయితే నిర్మలమ్మ వ్యాఖ్యలపై బ్యాంకు యూనియన్లు తీవ్రంగా స్పందించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులే దేశానికి విస్తృత స్థాయి బ్యాంకింగ్ సేవలను అందించగలిగాయని, ప్రజలు పెద్ద స్థాయిలో జన్ ధన్ అకౌంట్లు తెరవడం, రైతులకు, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు రుణ సదుపాయాలు కల్పించడం వంటివి వీరి ద్వారానే సాధ్యమైందని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజెన్ నగర్ పేర్కొన్నారు.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ... రూ. లక్ష కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి
ఈ భారీ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 85,570 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 16 నెలల కాలంలో జరిగిన 12 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రాష్ట్రానికి మొత్తంగా రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు.

**12వ SIPB సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల పూర్తి వివరాలు:**
1. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు.
2. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి ఉద్యోగాలు.
3. NPSPL అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు.
4. క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ - రూ.1,154 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు.
5. SCIC వెంచర్స్ ఎల్ఎల్‌పీ - రూ.550 కోట్లు - 1130 మందికి ఉద్యోగాలు.
6. ఇండిచిప్ సెమీ కండెక్టర్స్ లిమిటెడ్ - రూ.22,976 కోట్లు - 1241 మందికి ఉద్యోగాలు.
7. ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ - రూ.150 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు.
8. మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ - రూ.110 కోట్లు - 700 మందికి ఉద్యోగాలు.
9. క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.115 కోట్లు - 2000 మందికి ఉద్యోగాలు.
10. కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,172 కోట్లు - 9,681 మందికి ఉద్యోగాలు.
11. విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,200 కోట్లు - 30 వేల మందికి ఉద్యోగాలు.
12. ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.119 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు.
13. %ూాజుూా% సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1728 కోట్లు - 860 మందికి ఉద్యోగాలు.
14. నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ - రూ.7972 కోట్లు - 2,700 మందికి ఉద్యోగాలు.
15. మైరా బే వ్యూ రిసార్ట్స్ - రూ.157 కోట్లు - 980 మందికి ఉద్యోగాలు.
16. విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.51 కోట్లు - 750 మందికి ఉద్యోగాలు.
17. సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1247 కోట్లు - 1,100 మందికి ఉద్యోగాలు.
18. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ - రూ.8570 కోట్లు - 1000 మందికి ఉద్యోగాలు.
19. వాల్ఫన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1682 కోట్లు - 415 మందికి ఉద్యోగాలు.
20. ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ - రూ.44,000 కోట్లు - 3000 మందికి ఉద్యోగాలు.
21. వాసంగ్ ఎంటర్‌ప్రైజ్ - రూ.898 కోట్లు - 17,645 మందికి ఉద్యోగాలు.
22. బిర్లాను లిమిటెడ్ - రూ.240 కోట్లు - 588 మందికి ఉద్యోగాలు.
23. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - రూ.1,090 కోట్లు - 1250 మందికి ఉద్యోగాలు.
24. భారత్ డైనమిక్స్ - రూ.489 కోట్లు - 500 మందికి ఉద్యోగాలు.
25. డాక్జో ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1234 కోట్లు - 1454 మందికి ఉద్యోగాలు.
26. శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.12 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు.

## ఏపీలో తెలంగాణకు చెందిన 'ప్రీమియర్ ఎనర్జీస్' వేల కోట్ల పెట్టుబడి

- మొదటి పేజీ తరువాయి
సంస్థ 'ప్రీమియర్ ఎనర్జీస్' ఏపీలో రూ.5,942 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో ఈ మెగా సోలార్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 4 గిగావాట్ల సామర్థ్యంతో టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్, 5 గిగావాట్ల సిలికాన్ ఇంగాట్ మరియు వేఫర్ తయారీ ప్లాంట్‌ను నిర్మించనున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా సుమారు 3,500 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, అనుబంధ పరిశ్రమల ద్వారా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని లోకేశ్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు భూ కేటాయింపుల ప్రక్రియను ప్రభుత్వం రికార్డు వేగంతో పూర్తి చేసిందని ఆయన వివరించారు. 2024 అక్టోబర్‌లో కంపెనీ ప్రతినిధులతో చర్చలు ప్రారంభం కాగా, కేవలం కొద్ది నెలల్లోనే, అంటే 2025 ఫిబ్రవరి నాటికి ఏపీఐఐసీ ద్వారా 269 ఎకరాల భూమిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ఓడరేవులకు సమీపంలో ఉండటం, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, అనుకూల పారిశ్రామిక విధానాల వల్లే ప్రీమియర్ ఎనర్జీస్ ఏపీని ఎంచుకుందని తెలిపారు. ఈ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒక ముఖ్యమైన సోలార్ తయారీ కేంద్రంగా (హబ్) మారనుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్, మాడ్యూల్ తయారీదారు అయిన 'ప్రీమియర్ ఎనర్జీస్'కు ఏపీకి స్వాగతం పలుకుతున్నామని, ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, యువతకు హరిత ఉద్యోగాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఏసీఏ కీలక నిర్ణయం.. విశాఖ స్టేడియంలోని ఒక వింగ్‌కు శ్రీ చరణి పేరు

- మొదటి పేజీ తరువాయి
పెట్టనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రకటించింది. ఈ నిర్ణయం క్రీడా వర్గాల్లో హర్షం నింపుతోంది. మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో జరిగిన మీడియా సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. అంతకుముందు, శ్రీ చరణి ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆమె ప్రతిభను అభినందించిన సీఎం, రాష్ట్ర ప్రభుత్వం తరపున భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు. శ్రీ చరణికి గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం, రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, కడపలో నివాస స్థలం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ తర్వాత మంగళగిరిలో కేశినేని చిన్ని మాట్లాడుతూ, ఏసీఏ తరపున రాష్ట్రంలోని క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. శ్రీ చరణికి లభించిన ఈ గౌరవం భవిష్యత్ తరాల క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలోనే ఒక మహిళా క్రికెట్ అకాడమీని ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు.

## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు

- మొదటి పేజీ తరువాయి
కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 18-20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.

## అనంతపురం జిల్లాలో మంత్రి నారా లోకేశ్ కు ఘనస్వాగతం

- మొదటి పేజీ తరువాయి
స్వాగతం పలికారు. విమానాశ్ర యం నుంచి లోకేశ్ రోడ్డు మార్గంలో కళ్యాణదుర్గం బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రోజుల పర్యటన కోసం జిల్లాకు వచ్చానని, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటానని తెలిపారు. మార్గమధ్యంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. లోకేశ్ పర్యటన దారి పొడవునా టీడీపీ శ్రేణులు, ప్రజలు ఆయనకు నీరాజనాలు పలికారు. ధర్మవరం పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు. అదేవిధంగా, రాప్తాడు నియోజకవర్గంలోని మామిళ్లపల్లి గ్రామంలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశాయి. మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, కందికుంట వెంకట ప్రసాద్, దగ్గుబాటి వెంకట ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, ఎంఎస్ రాజు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం - ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే దామచర్ల ఆధ్వర్యంలో విజయవంతంగా 5000 మొక్కలు నాటే కార్యక్రమం







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 07**

పర్యావరణాన్ని కాపాడుకోవటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒంగోలు నగరంలో ఐదువేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని మునిసిపల్ అధికారులు చేపట్టారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, ముత్తుమల అశోక్ రెడ్డి, బి.ఎన్.విజయ్ కుమార్, పి డి సి సి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, మ్యారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుగా ఒంగోలు మార్కెట్ యార్డ్ సమీపంలోని ఆచార్య ఎన్జీరంగా విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అంజయ్య రోడ్డులో కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ' స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ' కార్యక్రమంలో భాగంగా పచ్చదనానికి, పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఒకేరోజు 5000 మొక్కలను నాటేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నగరంలోని ఎనిమిది ప్రధాన రహదారుల వెంట పది కాలేజీల విద్యార్థులను భాగస్వాములు చేస్తూ ఈ మొక్కలను నాటిస్తున్నట్లు తెలిపారు. వీటిని జియోట్యాగ్ చేస్తూ పర్యవేక్షణ బాధ్యతలను కూడా వారికే ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం మంగమూరు రోడ్ లోని రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద జనార్ధన రావు, రియాజ్ ప్రజలకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

# స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణ వందే మాతరం గీతం

- జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 07**

వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, ఒంగోలు పోలీస్ గ్రౌండ్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు హాజరై, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వందే మాతరం అంటే 'తల్లి, నేను నీకు నమస్కరిస్తున్నాను' అని అర్థమన్నారు. మన మాతృభూమికి అంకితమైన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. 1870లలో బంకిమ్ చంద్ర ఛటర్జీ సంస్కృతీకరించిన బెంగాలీ భాషలో రచించిన ఈ గీతం 1882లో ఆనందమఠంలో ప్రచురితమైందని, భారత తత్వవేత్త అరబిందో దీన్ని బెంగాల్ జాతీయ గీతంగా పేర్కొన్నారు. 1896లో భారత జాతీయ కాంగ్రెస్ సభలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని మొదటిసారి పాడగా, 1905లో ఇది స్వాతంత్ర్య సమరయోధుల నినాదంగా మారి దేశవ్యాప్తంగా దేశభక్తిని రగిలించిందని అన్నారు. 1937లో కాంగ్రెస్ పార్టీ ఈ గీతంలోని మొదటి రెండు పద్యాలను భారత జాతీయ గీతంగా అధికారికంగా ప్రకటించిందని. బ్రిటిష్ పాలనలో ఇది విప్లవాత్మకంగా మారడంతో వందే మాతరం పాట, ఆనందమఠం నవల నిషేధించబడ్డాయని పేర్కొన్నారు. 1947లో స్వాతంత్ర్య వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం ఆ నిషేధాన్ని రద్దు చేసిందన్నారు. 1950లో రాజ్యాంగ సభ వందే మాతరంను గణతంత్ర జాతీయ గీతంగా స్వీకరించిందని, అప్పటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ దీన్ని జనగణమనతో సమాన గౌరవంతో పరిగణించాలన్నారు. వందే మాతరం భారత దేశ ఏకతా, గౌరవం, స్వాతంత్ర్యానికి చిహ్నంగా నిలిచిన శాశ్వత దేశభక్తి గీతమని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ సమస్త జాతినీ ఒక్కటి చేసిన ఆ సమర నినాదానికి సరిగ్గా 150 ఏళ్ళు మనందరికీ గర్వకారణం అని అన్నారు. దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, పోలీసు సిబ్బంది, విద్యార్థులు అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులకు జిల్లా ఎస్పీ చాకెట్లు పంచిపెట్టారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు టౌన్ సీఐ లు వై.నాగరాజు, యం.శ్రీనివాసరావు, టి.విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, సురేష్, ఎస్సైలు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలుడు పై నక్క దాడి

## జన ప్రదేశంలోకి నక్క





**త్రిపురాంతకం పెన్ పవర్ నవంబర్ 07**

త్రిపురాంతకం మండలం అన్నసముద్రం మెట్ట వద్ద ఒక బాలుడిపై నక్క దాడి చేసింది. దీంతో వెంటనే స్పందించిన స్థానికులు ఆ నక్కను రాళ్ళతో కొట్టి చంపినారు . బాలుడు రాజు కి స్వల్ప గాయాలు అయ్యాయి. బాలుడు బీహార్ నుంచి కూలి పనుల కోసం వచ్చినట్లుగా స్థానికులు తెలిపారు.

# పూల సుబ్బయ్య వెలిగొండ ఆయకట్టుకు 2026 కల్లా నీరు

## యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పనులు

## నిపుణులతో కలసి పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల













**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 7**

పూలసుబ్బయ్యవెలిగొండ ప్రాజెక్టు పనులు వచ్చే సంవత్సరానికి పూర్తి చేసి ఆయకట్టు రైతాంగానికి పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మండల పరిధిలోని కొత్తూరు సమీపంలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్ ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో శుక్రవారం ఆయన పరిశీలించారు. మొంథా తుఫాన్ వర్షాలకు ఫీడర్ కెనాల్ 850 మీటర్ వద్ద, వంద అడుగుల పొడవున 30 అడుగుల లోతులో పడిన గండిని చూశారు. జంట సొరంగాలలోకి 9 కి.మీ చొచ్చుకు వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కూడా వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణంలో డిజైన్స్ అప్రూవల్ చేయమని సూచించారు. ఈ సందర్భంగా వెలిగొండ క్యాంప్ ఆఫీస్ లో ప్రాజెక్ట్ పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల కిందట తను భూమి పూజ చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన చెందినట్లు రామానాయుడు చెప్పారు. అందువల్లనే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూల సుబ్బయ్య వెలిగొండ పై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులను పరుగులు తీయిస్తున్నారు అన్నారు. ఈ నేపథ్యంలోనే మేమంతా రేయింబవళ్లు శ్రమించి వెలిగొండ పూర్తికి కంకణం కట్టుకున్నామన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన జగన్, తన అబద్దాల వేదిక సాక్షి మీడియాలో వెలిగొండ పై అవాకులు చవాకులు పేలడం ఆశ్చర్యం గొలుపుతోందన్నారు. ఏడాదిన్నరగా ప్రాజెక్టు పనులు కుంటుపడ్డాయని కు విమర్శలు చేయడం విడ్డూరం కాక మరేమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా, ఫ్లోరైడ్ బాధిత జిల్లా అయిన ప్రకాశం జిల్లా వాసులను మోసం దగా చేశాడు అన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన అతనికి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాకపోవచ్చు అన్నారు. నిర్వాసితులకు రూ.900 కోట్లకు పైగా పరిహారం అందించాల్సి ఉండగా తన ఐదేళ్ల హయాంలో ఒక్కరూపాయి అందించలేదని దుయ్యబట్టారు . నాడు 2014-19 లో టిడిపి ప్రభుత్వం లో చంద్రబాబు రూ.1373 కోట్లు నిధులు కేటాయించి రూ.1319 కోట్లు అనగా 96శాతం ఖర్చుచేశారని చెప్పారు. పూర్తికాకుండానే పూర్తయిపోయింది అని జాతికి అంకితం చేసిన జగన్ జమానా తరువాత కూడా... టన్నెల్-2లో ఇంకా 4.2 కి.మీ లైనింగ్ పనులు, బెంచింగ్ పనులు చేయడంతో పాటు, టిబిఎం మెషిన్ తొలగించాల్సి ఉందన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ మరియు 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం ఇటీవలే రూ.456 కోట్లు తో టెండర్లు పిలిచామని రామానాయుడు వివరించారు. ఈనెలలోనే ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నట్లు చెప్పారు. టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగించడానికి సాంకేతిక నిపుణుల కమిటీని నియమించామన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు 2026 కల్లా వెలిగొండ పూర్తి చేసి, ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో రేయింబవళ్లు పని చేస్తున్నామన్నారు.. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇటీవలే హంద్రీనీవా కాలువల ద్వారా రాయలసీమకు కృష్ణా జలాలను తరలించి చూపించామన్నారు. అలాగే వెలిగొండకు కూడా 2026 నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నీరందించటం ఖాయమన్నారు. ఆలోగానే నిర్వాసితుల కాలనీలు పూర్తి చేయటం, పరిహారం పంపిణీ తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గత హయాంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఏడు కాలనీల లో నాలు%తి%గు కాలనీలు నిర్మించినట్లు చెప్పారు. ఆ పనులు తాలూకు బిల్లులు ప్రభుత్వం వచ్చిన తర్వాతే చెల్లించామన్నారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధమైన కృషి జరుగుతుందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. జగన్ హయాంలో చిల్లిగవ్వ కూడా ఇవ్వని కారణంగా వెలిగొండ నిర్వాసితులకు ఇంకా 900 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. 2026 సంవత్సరం చివరికి ప్రాజెక్టు పూర్తి తో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి - ఎరిక్షన్ బాబు ఎస్సి అబుతలిం. ఎస్సీ విజయభాస్కర్ రెడ్డి శ్యాంప్రసాద్ ఈ ఈ రాజగోపాల్. కృష్ణారెడ్డి. తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అశోక్ కుమార్ రెడ్డి మండల కన్వీనర్ షేక్ మాబు. జిల్లా అధికారులు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏవోఐ జోనల్ మహాసభలను జయప్రదం చేయండి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 7**

ఈనెల 8 ,9 తేదీలలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరగనున్న ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ (సిఐటియు అనుభందం) 6వ మహాసభలను జయప్రదం చేయాలంటూ కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం నందు శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఏఓఐ యూనియన్ కనిగిరి ఎస్ఓ కోశాధికారి పువ్వాడ తిరుపతయ్య మాట్లాడుతూ ఎల్ఐసిని కాపాడాలని, ఏజెంట్లను రక్షించాలనే నినాదంతో ఏఓఐ ఏర్పడిందన్నారు. ఎల్ఐసిలో జీఎస్టీ రద్దు కోసం, అనేక సమస్యల పరిష్కారం కోసం ఏఓఐ తీవ్రంగా కృషి చేసి విజయం సాధించింది అన్నారు. భీమా సుగం నిలుపుదల చేయటంలో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో ఏఓఐ నాయకులు కె అనూక్ ,కె సునీల్, రాయళ్ళ సుబ్బరాయుడు, ఎస్ ప్రభాకర్, వేల్పుల తిరుపతయ్య, పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్సర్ పై అవగాహనా ర్యాలీ





**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 7**

మండల కేంద్రమైన పొన్నలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో కాన్సర్ పై అవగాహనా ర్యాలీని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ర్యాలీ లో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది చే ముందస్తు పరీక్ష - క్యాన్సర్ నుండి రక్ష, చిన్న పరీక్ష పెద్ద రక్ష, ఇంటి వద్దనే పరీక్ష, ముందుగా గుర్తించండి - క్యాన్సర్ ను తరిమి కొట్టండి, 18 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించు కోవాలి అని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మండలం లోని ప్రతి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి స్త్రీలకు, పురుషులకు మొత్తం 18 సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలువినియోగించుకో వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కిరణ్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ మల్లికార్జునరావు భాస్కర్ రావు,సురేష్, గిరిజ, శ్రీనివాసరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లో మరమత్తులే కారణం**



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమత్తుల కారణంగా నంద్యాల హైవే మొత్తం, ఒంగోలు హైవే మొత్తం, బ్రిటన్ రోడ్, క్లబ్ రోడ్, రాజా నగర్, వెటర్నరీ హాస్పిటల్, పోలీస్ స్టేషన్ ఏరియా కుమ్మరాం కట్ట, గాంధీ బొమ్మ సెంటర్, ఏరియాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయబడును . ప్రజలందరూ గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించవలసిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# పొదిలిలో వైభవంగా శ్రీను కుమార్తె వివాహం

**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 7**

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తెలుగుదేశం నాయకులు రోళ్ళా శ్రీను కుమార్తె వివాహం శుక్రవారం నాడు వైభవంగా జరిగింది. స్థానిక ఓబుల శెట్టి వారి వీధిలో శ్రీను , సత్య నాగమణి దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రియ, శరణ్ కుమార్ ల వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివాహానికి పలువురు తెలుగుదేశం నాయకులు, జర్నలిస్టులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# వందేమాతరం గీతలాపనతో మార్మోగిన కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణం.

## వందేమాతరం జాతీయగీతం 150 వసంతాలు పూర్తిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం.







**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 7**

వందేమాతరం జాతీయగీతం ఆలాపనతో శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు ప్రాంగణం మార్మోగింది. వందేమాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల ఏడవ తేదీ ఉదయం 10 గంటలకు కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ కార్యక్రమాలకు ఎంఈఓ 1 వెంకటేశ్వర్లు, ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు ,ప్రభుత్వ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎస్ ఎం సుభాని, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసిన వందేమాతరం జాతీయగీత రచయిత బంకించంద్ర చటర్జీ, జాతీయ నాయకులు మహాత్మా గాంధీ ,జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ,రవీంద్రనాథ్ ఠాగూర్, లాల్ బహదూర్ శాస్త్రి ,సర్వేపల్లి రాధాకృష్ణ తదితర నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 400 మందికి పైగా విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి రెపరెపలాడిస్తూ, ఉపాధ్యాయులు కార్యక్రమానికి హాజరైన పలువురితో కలసి పాడిన వందేమాతరం గీతంతో, వందేమాతరం నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. అనంతరం ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ 1875 వ సంవత్సరం నవంబర్ 7వ తేదీన ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ తమ ఆనందమఠ్ నవలలోమొదట సంస్కృతం ఆ తర్వాత బాంగ్లా భాషలో వందేమాతరం గీతాన్ని రచించారని తెలిపారు. వందేమాతర గీతం 1882 సంవత్సరంలో ప్రచురణ జరిగిందని తెలిపారు. వందేమాతరం అంటే ఓ తల్లి నీకు నమస్కారాలు ,అంటూ భరతమాత ఔన్నత్యాన్ని, మాతృభూమి యొక్క గొప్పతనాన్ని, మాతృభూమిని పూజించే భావనను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో వందేమాతర గీతం రణ నినాదాన్ని, దేశభక్తిని, జాతీయ భావాన్ని ప్రజలలో పెంపొందించిందని ,లక్షల మంది భారతీయులను భారత స్వాతంత్ర సమరం వైపు నడిపించడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గీతానికి సంగీతం కూర్చి 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలోచించారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతంలోని మొదటి రెండు పద్యాలను అధికారిక జాతీయ గేయంగా స్వీకరించిందని పేర్కొన్నారు. వందేమాతర గీతం మరో జాతీయగీతం అయిన జనగణమన గీతం తో సమానమైన హోదాను, గౌరవాన్ని పొందిందని, ఇది మన దేశంలోని వివిధ భాషలు సంస్కృతులు గల ప్రజలందరినీ ఐక్యం చేసే జాతీయ ఐక్యతకు చిహ్నం అని ఆయన వివరించారు. వందేమాతరం గీతం ద్వారా బంకించంద్ర చటర్జీ తమ మాతృభూమిని ప్రేమించి, గౌరవించమని భారతీయులకు సందేశం ఇచ్చారన్నారు. వందేమాతరం గీతంలోని భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని నాడు ఎందరో దేశభక్తులు, స్వాతంత్ర సమరయోధులు ఆంగ్లేయులపై పోరాటం సాగించి భారతదేశానకి స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టారని ఆయన చెప్పారు. నేడు భారతీయులందరూ స్వేచ్ఛ స్వాతంత్రయాలతో ప్రశాంత జీవనం సాగిస్తున్నారంటే అందుకు కారణం నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమేనని వివరించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు ఎంఈఓ 1 వెంకటేశ్వర్లు పలువురు ఉపాధ్యాయులు ఉపన్యసించారు. కార్యక్రమంలో కొమరోలు ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ రామచంద్రారెడ్డి, ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జనగణమన గీతాలాపనతో కార్యక్రమాలు ముగిశాయి.

# వందేమాతరం జాతి ఆత్మకు ప్రతిరూపం -ఎంపీడీవో





**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 7**

బ్రిటిష్ దమనానికి ప్రతిస్పందనగా పుట్టిన జాతి నినాదం వందేమాతరం అని ఎంపీడీవో సంజీవ్‌రావు అన్నారు. పుల్లల చెరువు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల, యంయన్ డీకే,కేజీబీవీ పాఠశాలలో వందేమాతర కార్యక్రమం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సంజీవ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం, ఆ గేయం. అమ్మ అన్న పిలుపులోని ఆప్యాయత, ప్రేమ, భక్తి కలగలసిన ఈ సంక్షిప్త కావ్యం కేవలం ఒక పాట కాదు,అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి అని అన్నారు.ఆధ్యాత్మికవేత్తలు దీన్ని ఋషి వాక్కుగా, ఉద్యమకారులు పోరాట స్ఫూర్తి కేంద్రంగా పరిగణించారని తెలిపారు. దేశమాతకు అంకితమైన ఈ సమర నినాదానికి నేటికి 150 ఏళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు.వందేమాతరం విప్లవ సాహిత్యానికి మూలమని, బెంగాల్ విప్లవకారులు దీన్ని దేశమంతా వ్యాప్తి చేశారని ఎంపీడీవో సంజీవ్‌రావు వివరించారు. అరవింద్ ఘోష్ దీన్ని తొలిసారిగా ఇంగ్లీష్‌లోకి అనువదించగా, 1906లో పాథేఫోన్స్ కంపెనీ గ్రామఫోన్ రికార్డుగా విడుదల చేసిందన్నారు.బ్రిటిష్ పాలకులు దీని తీవ్రతను గ్రహించి నిషేధం విధించడంతో భారతీయులలో తిరుగుబాటు జ్వాలలు రగిలాయని చెప్పారు.1907లో రాజమహేంద్రవరం విద్యార్థులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు నేతృత్వంలో వందేమాతరాన్ని ఊరేగింపుగా పాడినప్పుడు ప్రిన్సిపల్ హంటర్ ఆయనను కాలేజీ నుండి బహిష్కరించగా విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.ఆ సమయంలో గ్రామాల్లో వందేమాతరం సంఘాలు ఏర్పడ్డాయని, చిన్నపరెడ్డి అనే రైతు ఇంగ్లీషు అధికారిపై తిరుగుబాటు చేయడం, ఉరిశిక్షకు గురవడం ఈ గేయం ప్రభావం ఎంత లోతుగా ఉందో సూచించిందన్నారు.1947లో పార్లమెంట్‌లో ఓమ్‌ప్రకాశ్ వందేమాతరాన్ని అచ్చమైన గాత్రంతో ఆలపించారని ఎంపీడీవో తెలిపారు. దూరదర్శన్‌లో సుప్రభాత గీతంగా ఇప్పటికీ నేపథ్య సంగీతం లేకుండా వినిపిస్తుందని చెప్పారు.బీబీసీ నిర్వహించిన పోల్‌లో ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గీతాల్లో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు.1906లో ఠాగూర్ గళంలో రికార్డైన ఒరిజినల్ కాపీని 1966లో ఇందిరాగాంధీ భారతానికి తెప్పించారని వివరించారు.అసతోమా సద్గమయ, సత్యమేవ జయతే, జననీ జన్మభూమిశ్చ, మా ఫలేషు కదాచన వంటి శాశ్వత నినాదాల్లా వందేమాతరం కూడా ఒక ఆత్మనినాదం, శాశ్వత జాతీయ గీతం, ఇది భారత గుండెల్లో ఎప్పటికీ మార్మోగుతూనే ఉంటుందనిజ ఎంపీడీవో సంజీవ్‌రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇవో ఇందిరా ప్రసాద్, ఏవో మరియదాసు, ఏపీఓ మోషే, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు నెమలిగుండ్ల రంగడి మాస కళ్యాణం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

రాచర్ల మండలం జేపీ చెరువు సమీపంలో నల్లమల కీకారణ్యం లో కొలువై భక్తుల అభీష్టాలనేరవేర వేరుస్తున్న ఈప్రాంత ప్రజల ఇలవేల్పు శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో 8వ తేదీ శనివారం శ్రీ స్వామివారి మాస కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు కల్యాణంలో పాల్గొనదలచిన దంపతులు ముందుగా 1516 రూపాయలు చెల్లించి రసీదు పొందాలని, దంపతులు కళ్యాణంలో సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# హాసనాబాద్ గ్రామంలో కోటి సంతకాల సేకరణ





**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 7**

యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆదేశాల మేరకు దోర్నాల మండలం,హాసనాబాద్ గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాల మండలం,హాసనాబాద్ గ్రామంలో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న ఒంటెరు నాగేశ్వరావు, గుమ్మా యల్లేష్,ఒంటెరు సురేష్,ఒంటెరు శ్రీనివాసులు, గుమ్మా యల్ల నాగయ్య, ఒంటెరు పెద్దిరాజులు,చిత్తలూరి రామయ్య, చిత్తలూరి నేమిలయ్య,ఒంటెరు రాజకుమార్,కోటపాటి వెంకటయ్య, నల్లబోతుల ఏడుకొండలు బరిగెల జ్యోతి, మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమనులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం నేతలు వినతి పత్రం

## భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అందించారు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 7**

వెలుగొండ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించడం కోసం శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర క్యాబినెట్ మంత్రి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి అయిన శ్రీ నిమ్మల రామా నాయుడు గారిని కలిసి సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రాలు అందజేయడం జరిగింది. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10,50,000 నుండి 20 లక్షల రూపాయలకు పెంచి వెంటనే పరిహారం చెల్లించాలని, కట్ ఆఫ్ తేదీని ఎత్తివేసి, వెలుగొండ నీటిని విడుదల చేసే నాటికి 18 సంవత్సరములు నిండిన యువతీ, యువకులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, నిర్వాసిత గ్రామాలలోని చదువుకున్న, అర్హత కలిగిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని,ఫీడర్ కెనాల్ మరమ్మత్తుల టెండర్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించాలని, మార్కాపురం మండలం వేములకోట, పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు సమీపాల లో జరుగుతున్న గుండంచర్ల, గొట్టపడియ గ్రామాల పునరావాస కాలనీల నిర్మాణాలను వేగవంతం చేయాలని, పునరావాస కాలనీలో నిర్మాణ పనులు లోని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,ముందాన్ భారీ తుఫాన్ వల్ల వెలుగొండ ఫీడర్ కెనాల్ ఎడవల్లి, కటకానిపల్లి వద్ద తెగిపోయి 70 ఎకరాలకు పైగా పొలం కోతకు గురి అయిన భూములకు మరియు పంటలకు నష్టం లకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, వెలిగొండ ప్రాజెక్టు రెండవ సొరంగంలో జరుగుతున్న నాసిరకం పనులను పై అత్యున్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించేలాగా రెండవ సొరంగం పనులు చేయాలని, శ్రీశైలం మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని తదితర డిమాండ్లు వినతిపత్రంలో పేర్కొనడం జరిగింది మంత్రిని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మరియు సిపిఎం దోర్నాల మండల నాయకులు దుర్గంపూడి తిరుపతిరెడ్డి, పెద్దారవీడు మండల సిపిఎం నాయకులు దొడ్డ సుబ్బారెడ్డి, కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం మార్కాపురం నాయకులు జనుమాల నాగయ్య తదితరులు అర్జీ అందజేసిన వారిలో ఉన్నారు.

# వందే మాతరానికి 150 ఏళ్లు

## స్వాతంత్ర్యోద్యమంలో ఎందరికో స్ఫూర్తినిచ్చిన గేయం వందే మాతరం గేయం -ముత్తుముల కృష్ణకిశోర్







**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు పట్టణం జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో వందే మాతరం గేయం రచించి 150 సంవత్సరాలు అయిన సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి, వందేమాతరం గేయ రచయిత బంకిం చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఉపాధ్యాయులు , విద్యార్థినులతో కలిసి వందేమాతరం గేయాన్ని అలపించారు. ఈసందర్బంగా కృష్ణకిశోర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ ద మనానికి స్పందనగా పుట్టిన జాతి నినాదం వందే మాతరం గీతం అన్నారు . వందే మాతరం గీతం భారత జాతి ఆత్మను ప్రతిభింభించిన నినాదం అన్నారు. ఇదిఒక గేయం కాదు అది భారత జాతిని మేల్కొల్పిన మహోత్తర శక్తి అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కారులకు పోరాతసపూర్తిని నింపిన గీతం అన్నారు. బ్రిటీషు పాలకులు ఈగీతం ప్రాభవం తెలుసుకొని గీతా లాపనపై నిషేధం విధించారని, అప్పుడు భారతీయుల్లో తిరుగుబాటు జ్వాలలు రగిలాయని తెలిపారు. నాడు విద్యార్థులు వందే మాతరం గీతం అలపిస్తే పాఠశాలనుంచి భహిష్కరించేవారని , ఆసమయంలో వందే మాతరం సంఘాలు ఏర్పాటు జరిగాయన్నారు. ఈగీతం మన హృదయాల్లో మారుమ్రోగుతూనే ఉండాలన్నారు వుంటూనేఉంటుందన్నారు. ఈరోజు మన దేశానికి ఎంతో గౌరవదాయకమైన రోజని. మన స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి ఇచ్చి, మన హృదయాల్లో దేశభక్తి జ్యోతిని వెలిగించిన "వందే మాతరం" గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిందని. ఈ గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ వ్రాసారని . ఆ స్వాతంత్ర్యం పోరాట సమయంలో ఈ వందే భారత్ గేయాన్ని పాడటం అంటే బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడటం. మన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీరులు ఈ గేయాన్ని గట్టిగా పాడుతూ, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారన్నారు. అందుకే ఈ రెండు పదాలు వందే మాతరం మనకెప్పుడూ గర్వకారణం అన్నారు. ప్రభుత్వం ఈ శతాబ్ది వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9:50కు మనమందరం ఒకేసారి వందేమాతరాన్ని పాడి, మన దేశానికి గౌరవం తెలియజేస్తున్నాం. అన్నారు మన రాష్ట్రంలో కూడా ప్రతీ కార్యాలయం, ప్రతీ పాఠశాల, ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతోందని. మన పట్టణం మన పాఠశాల నుండి మనమూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నాము అనేది చాలా ఆనందకరం అన్నారు.అదే స్ఫూర్తితో బాలికలుగా ఒక ప్రణాళిక ప్రకారం చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు అనంతరం రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన , జిల్లా స్థాయిలో డ్రాయింగ్ పోటీల్లో ఎన్నికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు చివరిగా ఎమ్ ఈ ఓ నాగభూషణం రెడ్డి , ఉపాధ్యాయులు , యాజమాన్యం ,విద్యార్థులు అందరూ కలిసి క్రిష్ణ కిశోర్ రెడ్డి ని శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో , పిడతల రమేష్ రెడ్డి , కౌన్సిలర్ లు గడ్డం భాస్కర్ రెడ్డి ,లోక్కురమేష్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలేశ్వరయ్య , సంపత్ కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు బిసి బాలికల హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎబిసి డబ్ల్యూఓ హరి ప్రసాద్



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు పట్టణంలోని బిసి బాలికల వసతి గృహాన్ని గిద్దలూరు సబ్ డివిజన్ ఎబిసి డబ్ల్యూఓ డి హరిప్రసాద్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు హాస్టళ్లలో 112 మంది బాలికలకు 104 మంది హాజరులో ఉన్నారు. ఆయన వెళ్లే సమయానికి బాలికలు స్టడిఅవర్లో వున్నారు. ఈసందర్బంగా వసతి గృహంలో మెనూ అమలు గురించి ఆరా తీశారు. వసతి గృహంలో ఉండే బాలికలు చక్కగా చదివి వసతి గృహానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. 10 వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. వసతి గృహ సంక్షేమాధికారి పార్వతిబాయ్ ఉన్నారు.

## జాఫ్లాపురంలో ఘనంగా వందేమాతరం మహోత్సవం



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 7**

మండలంలోని జాఫ్లాపురం గ్రామంలో శుక్రవారం నాడు ఘనంగా వందేమాతరం మహోత్సవ వేడుకలు జరిగాయి. జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వందేమాతరం మహోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలసి ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయలక్ష్మితో పాటు పలువురు మాట్లాడుతూ వందేమాతరం గేయం మొక్క ప్రాముఖ్యతను, విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి తో పాటు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఎస్టీయూ కృషి..





**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 7**

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పుల్లలచెరువు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారని, అదే సమయంలో ఉపాధ్యాయుల హక్కులు మరియు సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని, కొత్త పిఆర్సి కమిషన్‌ను నియమించి తగినంత ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం పూర్ణయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి. రామదాసు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు ఎం కోటేశ్వరరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ దేశానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు భిక్షవసతి కల్పించిన గుంటిమడుగు శ్రీనివాస్ వర్మ



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 7**

అయ్యప్పస్వామి పీఠం మాలధారణ స్వాములకు అదేవిధంగా వి.ఆర్.నగర్ అయ్యప్పస్వామి దేవస్థానం నందు మాలధారణ స్వాములకు మండలంలో చింతపూడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, జీవిఆర్ ట్రస్టు చైర్మన్ గుంటిమడుగు శ్రీనివాసవర్మ బిక్షవసతి కల్పించారు. ఈసందర్భంగా ఆయా దేవస్థానంల మాలధారణ స్వాములు శ్రీనివాసవర్మను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాములకు బిక్షవసతి కల్పించడం అదృష్టమని అయ్యప్పస్వామి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని పలువురు అన్నారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, పాలకొల్లు వెంకట్ రెడ్డి మాలధారణ స్వాములు, పలువురు అభిమానులు ఉన్నారు.

## సబ్ జైల్ ను సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి

### జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఇబ్రహీంషరీఫ్





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు సబ్ జైల్ ను జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ షేక్ .ఇబ్రహీం షరీఫ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగాగ ఖైదీలతో మాట్లాడుతూ డిసెంబర్ 13 న గిద్దలూరు కోర్టులో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని ,ఈ లోక్ ఆదాలతో రాజీ పడదగిన సివిల్ కేసులన్నీ రాజీ చేసుకోవచ్చని తెలియజేశారు. రాజీమార్గమే రాజమార్గమని తెలియజేసారు. మీరు ఇక్కడి నుంచి బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని, ఇక్కడ ఉండటం వల్ల మీ కుటుంబ సభ్యులు ఎంతో మనోవేదనకు గురవుతారని తెలియజేసారు. మీరు జాతీయ లోక్ ఆదాలత్ ను ఉపయోగించుకొని ,మీరు బయటికి వెళ్లిన తర్వాత రాజీమార్గమే రాజమార్గమని,కోర్ట్ లలో కేసులు ఉండే మీ బంధువుల కు తెలియజేసి, డిసెంబర్ 13 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవాలసిందిగా తెలియజేసారు. ఖైదీలకు అందుతున్న ఆహార సదుపాయాల గురించి , వైద్య సదుపాయాల గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జైలు సూపరెంటెంట్ యూ. లింగారెడ్డి, న్యాయవాది సిహెచ్. పోలయ్య ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు ,కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లినగరం హైస్కూల్లో ఘనంగా వందేమాతరం జాతీయ గీతం వేడుకలు

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 7**

వందేమాతరం జాతీయగీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీ శుక్రవారం ఉదయం అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హైస్కూల్లోని ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు .ఆ కార్యక్రమాలకు ఆ పాఠశాల హెడ్మాస్టర్ మామిడి పద్మజ అధ్యక్షత వహించగా అల్లినగరం గ్రామ సచివాలయ కార్యదర్శి పి.దస్తగిరి ఆ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని వందేమాతరం జాతీయ గీతాన్ని ఏకకంఠంతో పాడారు దీనితో పాఠశాల ఆవరణ వందేమాతరం గీతాలాపన వందేమాతరం నినాదాలతో మార్మోగింది. ఆ సందర్భంగా వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ తోపాటు పలువురు జాతీయ నాయకుల చిత్రపటాల పూలుమాలు వేసి ఘన నివాళులర్పించారు .అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజ ,ఉపాధ్యాయులు వందేమాతరం జాతీయగీతం గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1875 నవంబర్ 7వ తేదీన బెంగాల్ ప్రముఖ రచయిత బంకిం చంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని సంస్కృతంలో బాంగ్లా భాషలో తన ఆనందమఠ నవలలో రచించారని వారి పేర్కొన్నారు. దీనితో ఈ ఏడాది నవంబర్ 7వ తేదీ నాటికి వందేమాతరం గీతం రచించి 150 వసంతాలు పూర్తయ్యాయని ఆ




సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందేమాతరం జాతీయ గీతం వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించాయని చెప్పారు. వందేమాతరం గీతం, మరో జాతీయ గేయమైన జనగణమన గీతం తో సమాన హోదా ఔన్నత్యాన్ని పొందని పేర్కొన్నారు . వందేమాతరం గీతం ను స్ఫూర్తిగా తీసుకొని నాటి స్వాతంత్ర సమరయోధులు దేశభక్తులు ఆంగ్లేయులపై పోరాటాలు సాగించి భారతదేశానికి స్వాతంత్రన్ని సంపాదించి పెట్టారని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, జనార్దన్ రాజు, పిచ్చయ్య చంద్రమోహన్, శివరాం హరి కుమార చౌదరి శ్రీనివాసులు ఆదిలక్ష్మి కృష్ణమూర్తి బోధనేతర సిబ్బంది ఫకీరయ్య అశ్వినీ దేవి తో పాటు ఆ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. జనగణమన గీతాలాపనతో వందేమాతరం వేడుకలు ఘనంగా ముగిశాయి.

## పొదిలిలో ఘనంగా వందేమాతరం సంబరాలు

**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 7**

పొదిలిలో వందేమాతరం సంబరాలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. వందేమాతరం గీతాన్ని బకింగ్ చంద్ర చటర్జీ రచయించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో సంబరాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వనాధపురం నుండి పెద్ద బస్టాండ్ వరకు వందేమాతరం ప్రదర్శన నిర్వహించారు.




ప్రదర్శనలో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ వందేమాతరం గేయం ప్రాముఖ్యతను వివరించారు. ప్రముఖ రచయిత, స్వాతంత్ర సమరయోధులు బకిం చంద్ర చటర్జీ 1875 వ సంవత్సరంలో నవంబర్ 7వ తేదీన వందేమాతరం గేయాన్ని రచించడం జరిగిందన్నారు. 1950 వ సంవత్సరం లో జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గేయాన్ని జాతీయ గీతంగా ఆమోదించినట్లు విజయలక్ష్మి చెప్పారు. దేశభక్తి, త్యాగం, ఐక్యత వంటి విలువలతో పాటు మన దేశంలో ఉన్న నదులు, లోయలు, పర్వతాలు, పకృతి సహజ సంపదలను వందేమాతరం గేయంలో పొందుపరచడం జరిగిందని విజయలక్ష్మి వివరించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ వందేమాతర గీతం స్వాతంత్ర సమరంలో తారకమంత్రంగా ఉపయోగపడి, భారత జాతిని ఏకతాటిపై తీసుకుని వచ్చి స్వాతంత్ర సమరంలో అందరిని భాగస్వాములు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జే వి నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, ఎస్ శ్రీనివాస రెడ్డి, ఆకుపాటి లక్ష్మణ, షేక్ బాషా, ఎస్ రఫీ, ఎన్ నాగేశ్వరరావు, తెలుగుదేశం నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహ రున్నిసా బేగం, జనసేన నాయకులు జి భార్గవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ రెడ్డి కారు దహనం ఘటనను ఖండించిన మితికేలా గురవయ్య

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 7**



వైఎస్ఆర్సీపీ కార్మిక విభాగం ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు పార్క్ చేసి ఉన్న కారుకు పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ఘటనను ప్రకాశం జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మితికేలా గురవయ్య తీవ్రంగా ఖండించారు.ఇలాంటి దుర్మార్గపు చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డి మీద భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని గురవయ్య హెచ్చరించారు. నిందితులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ అనుక్

**పొన్నలూరు,పెన్ పవర్ నవంబర్ 7**

స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం ఎస్ఐ అనుక్ పాఠశాల బస్సులను, ప్రైవేట్ బస్సులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ ఆర్ సి, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. బస్సుల్లో అత్యవసర ద్వారము, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండే విధంగా ఉండాలని డ్రైవర్లకు వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.






# జనం కోసమే ఈ పోరాటం

### వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 7**

మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 12 తేదీన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమం ప్రజల కోసమని, అందుకే జనమంతా ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. ఈ ప్రైవేటీకరణను అడ్డుకోకపోతే వైద్యంను పేద ప్రజలు డబ్బులు వెదజల్లి పొందాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందాలంటే మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణను అడ్డుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అన్నా రాంబాబు ఆధ్వర్యంలో చేస్తున్న ఈ పోరాటం వైసీపీ కోసం కాదని పేద ప్రజల కోసం, భావి తరాల కోసమన్నది రాష్ట్ర ప్రజలు మరవకూడదని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సభ్యుడు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. నాడు వైసీపీ హయాంలో ప్రజలకోసం విద్య, వైద్యం ఉచితం చేసేదిశగా అడుగులేస్తే, నేడు టీడీపీ కూటమి సర్కార్ హయాంలో మాత్రం సీన్ రివర్స్ అవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జనం కోసం తప్పించేది వైసీపీ యేనని, తమ కోటరీ కోసం తప్పించేది కూటమి సర్కార్ అని ఆయన వెల్లడించారు. ఈ ఉద్యంలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ పాల్గొని కూటమి సర్కార్ మెడలు వచ్చాల్సిన అవసరముందన్నారు.

# దేశభక్తిని పెంచుకోవాలి

### ఘనంగా ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో వందేమాతరం150వ స్మారకోత్సవం





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 7**

విద్యార్థులు చిన్నప్పటినుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హానుమారెడ్డి సూచించారు. స్వాతంత్రోద్యమ సమయంలో ముఖ్య భూమిక పోషించిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మార్కాపురం మండలం ధరిమడుగులోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. వందేమాతరం గీతం యొక్క స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని మొదటిసారిగా ఆలపించారని తెలియజేశారు. వందేమాతరం కేవలం ఒక పాట కాదు అది భారత స్వాతంత్రాన్ని సాధించడంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిన ఓ శక్తివంతమైన నినాదం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. శంకరబాబు మాట్లాడుతూ భరతజాతి బానిసత్వ విముక్తి గీతంగా విశేషాధరణ పొందిన వందేమాతరం గేయానికి నవంబర్ 7 వ తేదీ నాటితో 150 ఏండ్లు నిండాయని తెలిపారు. నాడు బానిస సంకెళ్లలో చిక్కుకున్న మన దేశానికి ఈగీతం ఒక నూతన శ్వాస అన్నారు. ఈ నినాదమే ప్రజల్లో స్వాతంత్ర్య చైతన్యాన్ని మేల్కొలిపి, దేశమంతా ఒకే తాటిపై నడిపించిందని గుర్తుచేశారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకోవడానికి జరిగిన పోరాటం దాదాపు రెండు శతాబ్దాల పాటు సాగిందని,ఈ సుదీర్ఘ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో పోరాటయోధులు తమ ధన, మాన, ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని పేర్కొన్నారు. కళాశాల డీన్ డాక్టర్.చంద్రరేఖ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో వందేమాతరం ఒక స్ఫూర్తి మంత్రంగా మారిందని, ఇది కేవలం గీతం కాదు, మనోబలం, మాతృభూమి పట్ల ప్రేమ, ఆత్మవిశ్వాసాల కలయిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్.ఓ.డీ లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాలుగున్నారు.

# భారతీయులకు గర్వకారణం వందేమాతరం గీతం

### - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 07**

వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఈ గీతాన్ని మొదటిసారి ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం ప్రకాశం భవనం సమీపంలోని చర్చి సెంటరు, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు మానవహారంగా ఏర్పడి ఈ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందరూ ఒకటేనని ఐక్యతను చాటుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం గొప్పదనాన్ని మరోసారి నేటి తరానికి కూడా తెలియజేసేలా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ గీతాలాపనకు పిలుపునిచ్చిందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ తరాలు మారినా వన్నెతెరగని గీతం వందేమాతరం అని చెప్పారు. దీని విశిష్టతను అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజల్లో శక్తిని నింపిందని అన్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ కోట్లాదిమందిని ఏకతాటిపైకి తీసుకొచ్చిందన్నారు. నాటి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసేలా ఏడాది పాటు ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పి డి సి సి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు విద్యాసంస్థలలో ఘనంగా వందేమాతరం వేడుకలు





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 7**

వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాల్లో, విద్యా సంస్థలలో, అంగన్వాడీ కేంద్రాలలో వందేమాతరం వేడుకలు ఘనంగా జరిగాయి మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సానికొమ్ము సత్యం ,, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు కార్యాలయాల సిబ్బంది వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు .అనంతరం ఎంపీడీవో సత్యం మాట్లాడుతూ, 1875 నవంబర్ 7వ తేదీన బెంగాల్ కు చెందిన ప్రముఖ రచయిత బంకించంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రచించారని ,దీనితో నేటికీ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిందని అంటూ, వందేమాతరం గీతం ప్రాధాన్యత ,దేశ స్వతంత్ర సమరంలో వందేమాతరం గీతం పాత్ర తదితర విషయాలను వివరించారు. ఆ కార్యక్రమంలో మండల పరిషత్ ,తాసిల్దార్ కార్యాలయం ,ఉపాధి హామీ పథకం, వెలుగు కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం , ట్రాన్స్కో కార్యాలయం అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. ఇక కొమరోలు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో వందేమాతరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమరోలు లోని మూడు గ్రామ సచివాలయాల కార్యదర్శులు సిబ్బంది విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా గ్రామ సచివాలయాల సిబ్బంది వందేమాతరం గీతాన్ని ఆలపించారు ఆ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలను ఆహ్వానించారు మండలంలోని అన్ని విద్యాసంస్థలలో , అంగన్వాడీ కేంద్రాలలో వందేమాతరం వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆ సందర్భంగా వందేమాతరం గీతాలాపన, వందేమాతరం నినాదాలతో విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు మార్మో గాయి.

# కొమరోలు పోలీస్ స్టేషన్లో వందేమాతరం వేడుకలు

### వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎస్ఐ నాగరాజు.





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 7**

వందేమాతరం జాతీయగీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొమరోలు లోని పోలీస్ స్టేషన్లో వందేమాతరం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై నాగరాజు వందేమాతరం గే రచయిత బంకింగ్ చంద్ర చటర్జీ తోపాటు పలువురు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బందితో కలసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు .ఆ సందర్భంగా ఆయన విద్యార్థులను పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ,1875 నవంబర్ 7వ తేదీన బెంగాల్ కు చెందిన ప్రముఖ రచయిత బంకించంద్ర చటర్జీ తన ఆనందమఠ్ నవలలో వందేమాతరం గీతాన్ని రచించారని పేర్కొన్నారు .దీనితో నేటికీ వందేమాతరం జాతీయగీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయ్యాయని ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వందేమాతరం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వందేమాతరం గీతాన్ని స్ఫూర్తిగా తీసుకొని నాటి జాతీయ నాయకులు స్వాతంత్ర సమరయోధులు ఆంగ్లేయులపై పోరాటాలు సాగించి భారతదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టారని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు కూడా నాటి స్వాతంత్ర సమరయోధుల ఆదర్శాలను ఉనికిపుచ్చుకొని దేశ ఔన్నత్యానికి, ప్రగతికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఆ కార్యక్రమంలో నరేష్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, కొమరోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవ సంతృప్తినిస్తుంది



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

కాశీనాయన ఆశ్రమంలో ప్రతిబుధవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంది. దీని దృష్టిలో పెట్టుకుని యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో శుక్రవారంరోజు కాశీనాయన ఆశ్రమానికి అన్నం తిని కంచాలు ఆశ్రమానికి బహుకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు -ప్రభుత్వ ఉపాధ్యాయులు పి.. వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజ సేవ చేయుటలో మానవుడికి సంతృప్తినీస్తుందని సమాజ సేవలో నిజమైన ఆనందం సంతోషం సమాజ సేవయే సేవ సర్వేశ్వర సేవ అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు బి ఎస్ ఎన్. నారాయణ రెడ్డి యువ ప్రగతి సభ్యులు రత్నం భార్గవ్ పీరయ్య నాయబ్ రామస్వామి రెడ్డి శ్రీనివాసులు సిద్దయ్య పాల్గొన్నారు.

# శాలివాహన కుమ్మరుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవము

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 7**

మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో ఈ నెల 9వ తేదీ ఆదివారం రోజున శాలివాహన కుమ్మరుల అన్నదాన సత్రం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం నిర్వహించనున్నట్లునిర్వాహకులు తెలిపారు వనభోజన కార్యక్రమానికి శాలివాహన కుమ్మరులు, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, తమ సత్రం ప్రత్యేకతగా పేర్కొన్నారు. అదేవిధంగా అన్నదాన సత్రం నిర్మాణానికి స్థలం సేకరించి కుమ్మరుల ఆత్మగౌరవ భవనం నిర్మించాలన్న లక్ష్యంతో కృషి కొనసాగుతోందని తెలిపారు.వనభోజన కార్యక్రమం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ఇప్పటివరకు అన్నదాన సత్రానికి కార్యవర్త కమిటీ నియామకం జరగలేదని త్వరలోనే సమగ్ర సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని నియమించడంతోపాటు నూతన భవన నిర్మాణం నూతన సంవత్సర క్యాలెండర్ అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై కుల పెద్దల సలహాలతో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు కార్తీక వనభోజన కార్యక్రమ మహోత్సవ కార్యక్రమాలన్నీయు మిట్టపాలెం గ్రామానికి చెందిన కుల పెద్ద ఉరి ఆ చిన్న నరసింహులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 07**

హాకీ ఇండియా ని ప్రారంభించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో శుక్రవారం ఆవిష్కరించారు. హాకీ ఇండియా శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఒంగోలులోని పివిఆర్ బాయ్స్ హై స్కూల్ లో శుక్రవారం హాకీ పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన జట్లకి బహుమతులు ప్రధానం చేశారు. బాలుర విభాగంలో ప్రథమ స్థానం హాకీ క్లబ్ మైనంపాడు, ద్వితీయ స్థానం క్విజ్ కాలేజ్ జట్టు, బాలికల విభాగంలో ప్రథమ స్థానం హాకీ క్లబ్ మైనంపాడు జట్టు ద్వితీయ స్థానం మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్టు గెలుపొందినట్లు జిల్లా హాకీ సంఘం జాయింట్ సెక్రెటరీ తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ .చంద్రశేఖర్, పి.రవి, పివిఆర్ బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాధిక, భాస్కర రావు, ఆకుల బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, పీడీలు వనజ, సోమినేని సురేష్, కె.వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాసరావు, కళ్యాణి, రమణయ్య, అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ తిరుమల శెట్టి రవికుమార్ పాల్గొన్నారు.

# సమగ్ర ప్రణాళికతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం

- జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు అధికారుల పాత్ర కీలకం - జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి
- జిల్లా సమీక్ష మండలి సమావేశంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు












**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 07**

జిల్లా అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు అధికారులు, ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమగ్రమైన ప్రణాళికలతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్., పబ్లిక్ హెల్త్, మునిసిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ, మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్, అటవీ శాఖ, జాతీయ రహదారులు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి ఆయా కార్యక్రమాల అమలులో నెలకొని వున్న సమస్యల పరిష్కారానికి ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, ఎస్.ఎన్. పాడు, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, కందుల నారాయణ రెడ్డి, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, టి. చంద్రశేఖర్, బి.ఎన్ విజయ కుమార్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశంలో సహచర మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్ల సమక్షంలో జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పిల సమక్షంలో ఆర్.డబ్ల్యూ.ఎస్., పబ్లిక్ హెల్త్, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ, మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్, అటవీ శాఖ, జాతీయ రహదారులు తదితర శాఖలకు సంబంధించి అమలు జరుగుచున్న కార్యక్రమాలు, వాటి పురోగతి, ఈ శాఖలకు సంబంధించి ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై కూలంకషంగా చర్చించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానంగా జిల్లాలో త్రాగునీటి సమస్య ఎలా ఉంది, తుఫాన్ కారణంగా అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఏర్పడటం గాని, మంచినీటి సరఫరా పథకాల్లో ఇబ్బందులు కలగడం, హ్యాండ్ బోర్ల మరమ్మత్తులకు గురికావడం వంటి సమస్యలపై ముఖ్యమంత్రి సూచనలు, ఆదేశాలతో వీటన్నిటినీ పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పుర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి కొన్ని అంశాలను శాసన సభ్యులు ప్రస్తావించగా, ఆసుపత్రులకు వెల్లి వాటి పనితీరు, వైద్య సేవల అమల తీరు పరిశీలన చేసి సమగ్రంగా నివేదిక ఇవ్వాలని వైద్యాదికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నివేదికలు వచ్చిన తరువాత అవసరమైన మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి వాటిని సరిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రధానంగా తుఫాన్ కారణంగా ఈ జిల్లాలో అనేకమైన జాతీయ రహదారులు దెబ్బతినడం జరిగిందన్నారు. వీటి పై సంబంధిత అధికారులతో పూర్తీ స్థాయిలో సమీక్షించడం జరిగిందన్నారు. వాటిని త్వరగా పునరుద్ధరణ చేసేలా అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. అవసరమైతే రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రితో చర్చించడం జరుగుతుందని ఇంచార్జి మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఎక్కువ ఆలయాలు అటవీ శాఖ పరిధిలో ఉండటంతో ఆ ఆలయాల్లో మౌలిక సదుపాయాలు, వాటి అభివృద్ధి కి కొంత ఇబ్బంది పరిస్థితి ఉండేదని, ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి, అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. అటవీ శాఖ పరిధిలో ఉన్నటువంటి ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా అటవీ శాఖ పరిధిలో వున్న ఆలయాలు, ఆలయాలకు వెళ్ళే మార్గాలు ఉన్న వాటిని ప్రభుత్వ నిబంధల మేరకు అభివృద్ధి చేయాలని అటవీ శాఖ అధికారులతో చర్చించి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయ రహదారుల అంశాలు ఎక్కువగా ఈ సమావేశంలో రావడం జరిగిందని, ఈ అంశాలపై మరొకసారి సంబంధిత అధికారులతో సమీక్షించాలని తెలపడం జరిగిందన్నారు. త్వరలోనే మరోసారి సమావేశం ఏర్పాటుచేసి వ్యవసాయ, సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి వివరాలతో అధికారులను పిలిపించి చర్చించడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లలో ఈ సమీక్షా సమావేశంతో చాలా వరకు అనాదిగా అభివృద్ధికి నోచుకోనటువంటివి అటవీ శాఖల భూముల విషయంలో గాని , జాతీయ రహదారుల భూముల విషయంలో గాని ఒక నిర్ణయానికి, ఒక ఆలోచనకు రావడానికి ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగానికి కొంత వెసులుబాటు కలిగిందని, భవిష్యత్తులో వీటిని సరిదిద్దుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు జిల్లా ప్రజలకు అందించడానికి అధికారుల సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా పనిచేస్తామని ఇంచార్జి మంత్రి అన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను, సమస్యలను పరిష్కారించే దిశగా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రల కు చేపడుతున్న చర్యలు వివరిస్తూ, జిల్లాలో గంజాను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జల జీవన్ మిషన్ కింద జిల్లా కు 2140 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగిందని, సంబంధిత పనులు చేపట్టి త్వరగా పూర్తీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపి నిధులతో చేపట్టిన ఆర్వో ప్లాంట్స్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ, టంగుటూరు పోలీసు స్టేషన్ భవనం శిధిలావస్థలో వుందని, అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సింగరాయకొండ పోలీసు స్టేషన్ నీట మునగం జరిగిందని, ఈ రెండు పోలీసు స్టేషన్లకు నూతన భవనాలు మంజూరు చేయాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సింగరాయకొండ, టంగుటూరు, సురారెడ్డిపాలెం వద్ద ఆర్ ఓ బి నిర్మాణాలకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని తెలిపారు. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా ఆక్వా రంగం బాగా దెబ్బతిన్నదని, నష్ట పోయిన ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే త్రాగునీటి సరఫరా పధకాలు కూడా దెబ్బతిన్నాయని వీటి పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ది సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జాతీయ రహదారులు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరిస్తూ చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో ఓఎండి పనులు సక్రమంగా జరగలేదని చాలా పిర్యాదులు వస్తున్నాయని వీటిపై విచారణ జరపాలన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, జిల్లాకు జల్ జీవన్ మిషన్ కింద నిధులు ,మంజూరు కావడం జరిగిందని, ఆ నిధుల్లో ఎంత నిధులు ఖర్చు చేసారు, ఎన్ని పనులు పూర్తీ చేసారని కోరడం జరిగింది.

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ, ఒంగోలు నగర ప్రజలకు సురక్షిత త్రాగు నీటి సరఫరాతో పాటు అమృత్ పథకం 2.0 కింద చేపట్టిన పనులు సత్వరం పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. 2014-19 లో గుండ్లకమ్మ నుండి త్రాగునీటి కొరకు పైప్ లైను పనులు చేపట్టడం జరిగిందని, అందులో 85 శాతం పనులు పూర్తీ కావడం జరిగిందని, మిగిలిన 15 శాతం పనులు పూర్తీ చేసేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, 2014లో నియోజకవర్గంలో 3 గ్రామ పంచాయతీల్లో ప్రజల త్రాగునీటి అవసరాల నిమిత్తం త్రాగునీటిని రవాణ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు ఇటీవల కురిసిన వర్షాలకు కంభం చెరువు కింద అరటి పంట దెబ్బతినడం జరిగిందని ఆ రైతులను ఆదుకోవాలని కోరారు. అలాగే నల్లమల అటవీ ప్రాంతంలో పంట పొలాలకు అడవి పందుల బెడద వుందని, సబ్సిడీతో సోలార్ పెన్సింగ్ యూనిట్లు మంజూరు చేయాలని కోరారు.

మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా రైతులు నష్టపోవడం జరిగిందని, వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలాగే రోడ్లు దెబ్బతినడం జరిగిందని, ముఖ్యంగా పొలాలకు వెళ్ళే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. నియోజక వర్గ పరిధిలో చాల అంగన్వాడీ పోస్టులు ఖాళీగా వున్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని, అలాగే నియోజక వర్గ పరిధిలో చాల స్కూల్ భవన నిర్మాణాలు ఆగిపోయాయని వాటిని పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటిని రవాణ చేయడం జరిగిందని, వాటికి సంబందించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే రెవెన్యు సమస్యలు చాల పెండింగ్ లో వున్నాయని, వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్.ఎస్. పాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ, ఇటీవల తుఫాన్ కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు నుండి నీటిని వదలడంతో చాలా గ్రామాల్లో రోడ్లు, పంట పొలాలు నీట మునిగాయని, వ్యవసాయ రోడ్డు బాగా దెబ్బ తిన్నాయని, ఈ రోడ్లను పునరుద్ధరించాలని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బ్లాక్ బార్లీ పొగాకు అమ్మకాలు లేక చాలా మంది రైతులు ఇంటివద్దే నిల్వ ఉంచుకోగా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తడవడం జరిగిందని, సంబంధిత రైతులను ఆదుకోవాలని కోరారు. కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రక్షిత మంచి నీటి పధకాలను త్వరగా పూర్తీ చేయాలని కోరారు. అలాగే కనిగిరి నియోజక వర్గ పరిధిలో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. యర్ర గొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూముల కేటాయింపుకు సంబంధిత ఆసుపత్రి వైద్యులు రోజుకు వేయి రూపాయలు తీసుకోవడం జరిగిందని ఇంచార్జి మంత్రి దృష్టి కి తీసుకురావడం జరిగింది. పాలుట్ల కు వెళ్ళే రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని, ఆ రోడ్డు ను పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని కోరారు. నియోజక వర్గ పరిధిలో జల జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య వనభోజన మహోత్సవాల ఏర్పాట్లును పరిశీలించిన దేవకి

- అంగరంగ వైభవంగా నిర్వహణకు ఏర్పాట్లు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 7**

పట్టణంలోని ఏటీఆర్ గార్డెన్స్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరగనున్న ఆర్యవైశ్య వనభోజన మహోత్సవాల ఏర్పాట్లను శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, జాతీయ వాసవి సత్ర సముదాయాలు అధ్యక్షులు, రాష్ట్ర జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూటి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈసందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్య వనభోజన మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని, వనభోజన మహోత్సవాలకు తరలివచ్చిన ఆర్యవైశ్యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వనభోజనా మహోత్సవాలను పురస్కరించుకొని విశేష పూజలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానం మాజీ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి శ్రీనివాసులు, బచ్చు రమేష్, అంగులూరి అనిల్, బచ్చు వెంగళరావు గుప్తా, రాచర్ల నరేష్, పాలువాది జగదీష్, పైడిమర్రి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ పురం మండల టిడిపి కమిటీలను ప్రకటించిన బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 7**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో మండల టిడిపి మెయిన్ కమిటీ, మండల రైతు సెల్ కమిటీ, మండల ఎస్టీ సెల్ కమిటీలను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు నూతన కమిటీని ప్రకటించారు.మండల టిడిపి అధ్యక్షునిగా బొబ్బూరి రమేష్, ఉపాధ్యక్షులుగా బత్తుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల తిరుపతయ్య, కార్యనిర్వహణ కార్యదర్శులుగా గెనుపుల శ్రీనివాసులు, పెద్ద నారాయణ, తిరుపతయ్య, కార్యదర్శులుగా గల్లా చెన్నయ్య, పోకల మాల్యాద్రి, బండారు రవి, కోశాధికారిగా కేసనపల్లి ఏసు దాసు నియమితులయ్యారు.మండల రైతు సెల్ కమిటీల అధ్యక్షునిగా మిరియం మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా గజ్జల కోటిరెడ్డి, తెల్ల గొర్ల చిన్న సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి శ్రీనివాసులు, కార్యనిర్వహణ కార్యదర్శులుగా వల్లపు శెట్టి వెంకటనారాయణ, యార్వ తిరుపతయ్య, మితికేలా సత్యనారాయణ, కార్యదర్శులుగా గడ్డం సుబ్బారెడ్డి, ముప్పాల వెంకటనారాయణ, బండారు వెంకటరామయ్య బాధ్యతలు స్వీకరించారు. మండల ఎస్టీ సెల్ కమిటీ అధ్యక్షునిగా గాయపు వెంకటస్వామి ప్రధాన కార్యదర్శిగా గాయపు పిచ్చయ్య లను ఏకగ్రీవంగా నియమించారు సందర్భంగా డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించుటకు గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, అట్లూరి రామకృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, ఏఎంసి డైరెక్టర్ బండారు వెంకటరమణ, క్లస్టర్ ఇన్చార్జి కోనంగి వెంకట కొండయ్య, ఇండ్ల శ్రీనివాసులు, పులి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ పురం లో వందేమాతరం వేడుకలు

**వేడుకలలో పాల్గొన్న అధికారులు, నాయకులు**

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 7**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం లో భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటి జాతీయ గౌరవం ఐక్యతను పెంచుతున్న వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం వందేమాతరం వేడుకలను మండల అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని బంకిం చంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించారని, ఈ గేయాన్ని యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని స్వాతంత్ర సమయోధులకు మనోబలాన్ని కల్పించిందని అన్నారు రోజుకి వందేమాతరం గేయాన్ని వినిపించిన దేశభక్తి కనిపిస్తుందని మన జాతికి అందించిన ఆ గేయములో ఉన్న శక్తి ఆ పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావితరాలకు ఘనంగా తెలియజేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని అన్నారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు వందేమాతరం వేడుకలను నిర్వహించామని వందేమాతరం గీతాన్ని తీసుకొని ఆనాటి జాతీయ నాయకులు స్వాతంత్ర సమరయోధులు ఆంగ్లేయుల పోరాటాలు సాగించి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టారని పేర్కొన్నారు నేటి విద్యార్థులు కూడా ఆనాటి స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు అనంతరం మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్, ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి, ఎంఈఓ జె ప్రసాదరావు, మండలం టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు గుంటి మడుగు శ్రీనివాస్ వర్మ, మన్నేపల్లి శ్రీనివాసులు, రేనాటి వెంకటేశ్వర్లు, ఇండ్ల సత్యం, పాలు గుళ్ళ వెంకటరెడ్డి, హేమ సుందరం, పులి రాజశేఖర్ పంచాయతీ



కార్యదర్శులు, మండల వివిధ శాఖ ల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు -ఎమ్మెల్యే ఇంటూరి**



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7:**

రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం రంగాలలో దూసుకు వెళ్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైసీపీ పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి శ్రీనివాసరావు తో పాటు 10 కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొర్రెపాటి శ్రీనివాసరావు లాంటి సీనియర్ నాయకులు టిడిపిలో చేరటం మంచి పరిణామమని, పార్టీలో చేరిన గొర్రెపాటి శ్రీనివాసరావుకు పార్టీలో సుమిచిత స్థానం కల్పిస్తామని, పార్టీలో అందరిని కలుపుకొని పోయి కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానే కృషి చేయాలని గొర్రెపాటి శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు .

# ఆక్స్‌ఫర్డ్ లో ఘనంగా సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

పట్టణ పరిధిలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్.ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాల లో శుక్రవారం సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. పండితుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ సరస్వతీదేవి జ్ఞానానికి, విద్యాభ్యాసానికి దేవత అని,ఆమె ఆశీసులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ జి.బాలభాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులు కృషి ద్వారా జ్ఞానాన్ని సంపాదించి,విద్యాభ్యాసంలో విశిష్టత సాధించాలనిసూచించారు. కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో ముత్యాల నారాయణరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 7**

భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శుక్రవారం మండలంలోని అయ్యలూరి వారి పల్లి గ్రామానికి చెందిన ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# శాశ్వత ఆదాయం ఉంటేనే ఆలయాల అభివృద్ధి

**భక్తులు కోరుకునేలా శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధి -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**ఆలయ ప్రాంగణంలో నిర్మించిన షాపులలో పూజా కార్యక్రమాలు -పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించడం పైనే దృష్టి -రోడ్ల వెడల్పుకు అందరూ సహకరించాలి**







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

అంకమ్మ తల్లి ఆలయానికి శాశ్వత ఆదాయమే లక్ష్యంతోపాటు కందుకూరు ప్రాంత ప్రజల ఇలవేల్పు శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, భక్తులు కోరుకుంటున్నట్లే ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శ్రీ అంకమ్మతల్లి ఆలయం చుట్టూ 19 షాపులు ఇటీవల నిర్మించగా, వ్యాపారుల ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు నాగేశ్వరావు కి వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఆలయానికి విద్యుత్ బిల్లులు చెల్లించటానికి కూడా డబ్బులు లేక ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు. ఆలయ ఆదాయాన్ని పెంచేందుకు ప్రాంగణం చుట్టూ కొత్తగా 24 షాపుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, వాటిలో 19 షాపుల నిర్మాణం పూర్తయిందన్నారు. ఈ షాపుల ద్వారా అంకమ్మ తల్లి ఆలయానికి నెలకు రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుందని వెల్లడించారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనప్పటికీ అంకమ్మ తల్లి ఆశీస్సులతో ఇబ్బందులన్నీ తొలగిపోతాయన్నారు. ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, భక్తులు ఆశించిన విధంగా అన్ని వసతులతో, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే లాగా కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. మిగిలిన పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని చెప్పారు. ఇక కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రోడ్ల వెడల్పు కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కందుకూరు పట్టణ జనాభా లక్ష దాటిన క్రమంలో, రోడ్లను వెడల్పు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోడ్డు స్థలం వృధా కాకుండా, సెంటర్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. వ్యాపారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఏడాది ఫిబ్రవరి నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటనకు వచ్చినప్పుడు, పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్లు మంజూరు చేసిన చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాటిలో ఇప్పటికే విడుదలైన నిధులతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నడుస్తున్నాయని చెప్పారు. అధికారులతో మాట్లాడి మిగిలిన నిధులు కూడా తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందని, కందుకూరు పట్టణాన్ని అన్ని విధాలుగా ఆధునీకరించి ప్రజలు మెచ్చుకునేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసులు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, అల్లం వెంకటేశ్వర్లు, మంచిరాజు మురళీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, మేడా మల్లికార్జున, రెబ్బవరపు మాల్యాద్రి, ముప్పవరపు వేణు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్ ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

**స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలకు కృషి చేయాలని అధికారులకు సూచన**







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా విజన్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్ ను అధికారులు, ఎంపీపీ ఇంటూరి సుశీల తో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు రాష్ట్ర అభివృద్ధికి ఏడుపదుల వయసులో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఇటువంటి మంచి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు అన్ని గ్రామాల వారీగా ఎస్సీ ఎస్టీ మైనార్టీల వివరాలను సేకరించాలన్నారు. అలాగే ఎన్నారై లను గుర్తించి వారి ఫోన్ నెంబర్ సేకరించాలన్నారు. అధికారులు అందరూ బాగా పనిచేసే 2047 విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పనిచేసి కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేసి లక్ష సాధనకు చేరువ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎంపిపి ఇంటూరి సుశీల, ఎంపీడీవో రత్న జ్యోతి, యంగ్ ప్రొఫెషనల్ అనిల్ కుమార్, విజన్ స్టాఫ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన మొబైల్ షాపుల యూనియన్ నాయకులు

**బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని మొబైల్ షాపుల వారికి న్యాయం చేయాలని వినతి**



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

పట్టణం లోని మొబైల్ షాపులు యునియన్ నాయకులు, ఆ సంస్థ సభ్యులు బిఎస్ఎన్ఎల్ షాపుల వ్యాపారులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని శుక్రవారం ఉదయం కలిశారు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేస్తూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ లో మొత్తం 10 షాపులు ఉండగా అందులో నాలుగు షాపులు మొబైల్ షాపులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అయితే గత మూడు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ కు తాళం వేయడంతో మొబైల్ షాపుల తోపాటు మిగిలిన షాపుల వారంతా రోడ్డున పడ్డారని ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల అద్దెలు సక్రమంగా చెల్లిస్తున్నామని చెప్పారు. అంతేగాక అడ్వాన్సు కింద మూడు నుండి ఐదు లక్షల రూపాయలు వరకు వైసిపి నాయకుడు షేక్ రఫీకి ఇచ్చామని ఎమ్మెల్యే కి తెలిపారు. షాపులు మూసి వేయడంతో తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ విషయంపై బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల స్థలాలు బిల్డింగ్ లలో వ్యాపారాలు చేసుకోవాలను కునే వారు అన్నీ జాగ్రత్తలు ముందుగా తీసుకోవాలని సూచించారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ సమయంలోనే సంభందిత వ్యక్తులు ఇష్టానుసారం వ్యవహరించి నిర్మాణం చేపట్టారని చెప్పారు. బిఎస్ఎన్ఎల్ వారికి ఆ లీజుదారుడుకు ఒప్పందం ప్రకారం కాకుండా నిభందనలు అతిక్రమించడంతో వారిద్దరి మధ్య విభేదాలు, సమస్యలు వచ్చాయని తెలిపారు. వీలైనంత వరకు పరిష్కారం చూపుతానని మీకు న్యాయం జరిగే విధంగా చేస్తానని షాపుల వారికి భరోసా ఇచ్చారు.

# ఉలవపాడు ప్రమాద బాధితులకు రెండో రోజు కూడా పరామర్శ

**ఎమ్మెల్యే మంచి మనసుకు అలాగాయపాలెం వాసుల కృతజ్ఞతలు**





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

ఉలవపాడు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు రెండో రోజు కూడా పమర్శించారు. రెండు కాళ్లు విరిగి ఆపరేషన్ చేయించుకున్న రావినూతల బేబీ ప్రసన్న, ఒక కాలు విరిగిన రావినూతల లక్ష్మిలను ఆప్యాయంగా పలకరించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి డాక్టర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ట్రీట్మెంట్ గురించి తెలుసుకుంటున్నానని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. పూర్తిగా నయమై ఇంటికి తిరిగి వెళ్లేంతవరకు, తర్వాత కోరుకునేంతవరకు తాను నిరంతరం మీ ఆరోగ్యం గురించి వాకబు చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ముగ్గురిని కూడా ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. డిశ్చార్జ్ అయ్యేంతవరకు టిడిపి నాయకులు దగ్గరుండి చూసుకుంటారని వారికి మాట ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాధితుల ట్రీట్మెంట్ వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు పొడపాటి సుధాకర్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తి పెంపొందించుకోవాలి -ఆర్టీవో నాగలక్ష్మి

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం లో ఆర్టీవో టీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో వందేమాతర గీతం రూపుదిద్దుకొని 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో టీవీఎన్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ గీతం మొదట 1875 నవంబర్ 7న స్వతంత్రంగా రాయబడిందని, తరువాత 1882లో బంకించంద్ర చటర్జీ రచించిన ప్రసిద్ధ బెంగాలి నవల ఆనందమఠం లో భాగంగా ప్రకటించబడిందని, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఈ పాట దేశభక్తులకు రణన్నినాదంగా గొప్ప స్ఫూర్తినిచ్చే కేంద్రంగా నిలిచిందని, అదేవిధంగా 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని మొదటిసారిగా ఆలపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎంవిఐ అనిల్ కుమార్, రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, గౌతమీ స్కూల్ విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వందేమాతర గీతంలో ప్రతీ అక్షరం ఒక నిప్పుకణం..ఆళ్ళ హరి..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07.**

భారత స్వతంత్ర్య సమరంలో ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన యుద్ధమంత్ర నినాదమే వందేమాతరం గీతమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బంకించంద్ర చటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతంలోని ప్రతీ అక్షరాన్ని ఓ నిప్పుకణికగా అయన వర్ణించారు. వందేమాతర గీతానికి శుక్రవారంతో 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా శ్రీనివాసరావుతోట రామానామక్షేత్రం వద్దనున్న భారతమాత విగ్రహానికి పూలమాలలు వేసి భారత్ మాతాకి జై , మాతరం మాతరం వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు , స్థానిక ప్రజలు , కూటమి నాయకులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామూహిక వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ స్వరాజ్య సమరంలో నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన ఉద్యమకారుల్లో వందేమాతర గేయం పోరాట స్ఫూర్తిని రగిలిచిందన్నారు. వందేమాతర నినాదం భారతీయులకు మానసిక బలాన్ని , గుండె ధైర్యాన్ని ఇవ్వటమే కాకుండా బ్రిటీష్ వారిని మానసికంగా కృంగతీసిందన్నారు. వందేమాతర గీతం విన్నా , పాడినా శరీరం మొత్తం దేశభక్తితో నిండిపోతుందన్నారు. వందేమాతరం నినాద స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు. కార్యకమంలో శ్రీ సీతారామ విద్యాలయం ప్రిన్సిపాల్ బెల్లంకొండ లీలా , బీజేపీసీనియర్ మహిళా నాయకురాలు శ్రావణ కుమారి , జూపూడి భవాని , 18 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ఉల్లి గోపాల్ , జనసేన నగర కార్యదర్శి బందారు రవీంద్ర, 20 వ డివిజన్ జనసేన అధ్యక్షులు కొలసాని బాలకృష్ణ , కోలా అంజి , స్టూడియో బాలకృష్ణ, నందూరి స్వామి , జక్కా రాఘవులు , కూతురు రామకృష్ణ , మల్లె దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యానిమేటర్ గా ఆమెనే కొనసాగించండి –హైకోర్టు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 7**

యానిమేటర్ గా గత 25 ఏళ్ళుగా పనిచేస్తున్న తనను నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించారు అని హై కోర్టు ను నర్రావారిపాలెం పంచాయతీ యానిమేటర్ కొండమూది సూరత్న జయంతి ఆశ్రయిం చారు. దీనిపై వాదనలు విన్న హైకోర్టు సూరత్న జయంతి నే యానిమేటర్ గా కొనసాగించండి అని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సూరత్న జయంతి మాట్లాడుతూ న్యాయం గెలిచింది అని, ఉన్నత న్యాయస్థానం తనకు న్యాయం చేసింది అని ఆమె తెలియజేశారు.

## సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07**

లాం లోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆచార్య ఎన్.జి.రంగా ట్రస్టు ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి ఉత్సవాలలో పాల్గొనుటకు శుక్రవారం విచ్చేసిన;రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన నగర కమిషనర్ పులి శ్రీనివాసులు.

## సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించిన.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07**

ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆచార్య ఎన్.జి.రంగా ట్రస్టు ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి ఉత్సవాలలో పాల్గొనుటకు శుక్రవారం గుంటూరు విచ్చేసిన;రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

### చిలకలూరిపేటలో ఘనంగా వేడుకలు ర్యాలీ, సామూహిక గీతాలాపన




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 07**

మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు మరియు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత జాతీయ గీతం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో ఈ చారిత్రక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , టౌన్ ప్రెసిడెంట్ సమద్ ఖాన్ పట్టణ కార్యదర్శి మద్దిమల రవి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు, మున్సిపల్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తిని చాటుతూ పట్టణ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం నినాదాలతో పట్టణం మారుమోగింది ర్యాలీ అనంతరం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని ఘనంగా నివాళులర్పించారు.వందేమాతరం గీతం యొక్క గొప్పదనం, చరిత్ర మరియు స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్రపై కౌన్సిలర్‌లు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పి శివకుమారి, కే ప్రమీల, కంచర్ల కరుణ,బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావు, జంగ సుజాత, షేక్ నసీమా బేగం, బిట్రా రాజేంద్ర,టీడీపీ మహిళ నాయకురాలు నేతలు, నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర పాల్గొన్నవారంతా ముక్తకంఠంతో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో "వందే మాతరం" భారత జాతీయ గీతాలాపన





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07**

గుంటూరు రేంజ్ ఐజీ శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ, ఐపీఎస్ గారు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి "వందే మాతరం" గీతాన్ని ఆలపించారు. వందే మాతరం" గీతం రచించి (07 నవంబర్ 1875) నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా భారత జాతీయ గీతాన్ని ఉదయం 10:00 గంటలకు ఏకకాలంలో ఆలపించుటకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో కూడా ఐజీ , అధికారులు, సిబ్బంది పాల్గొని గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఐజీ శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ, ఐపీఎస్ మాట్లాడుతూ... వందే మాతరం" గీతం భారత జాతీయోద్యమానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ గీతం భారతీయులను ఒక తాటిపైకి తెచ్చి ఐక్యత, దేశభక్తి స్ఫూర్తిని నింపిందన్నారు. బంకిం చంద్ర చటర్జీ 1870లో ఈ గీతాన్ని రచించి, అనంతరం "ఆనంద మఠ్" నవలలో ప్రచురించారని తెలిపారు. బెంగాల్ విభజన సమయంలోనూ, స్వాతంత్ర్య సమర దశలోనూ "వందే మాతరం" గీతం దేశభక్తి జ్యోతిని ప్రజల్లో రగిలించిందన్నారు. దేశం కేవలం భూమి మాత్రమే కాకుండా తల్లిలా భావించే ఆత్మీయతను ఈ గీతం ప్రతిబింబిస్తుందన్నారు. విద్యార్థులు, యువత "వందే మాతరం" గేయంలోని భావాన్ని అర్థం చేసుకొని ఆ స్ఫూర్తిని తమ విద్య, ప్రవర్తన, జీవిత విలువల్లో ప్రతిబింబించాలని ఐజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజీ , ఐజీ కార్యాలయ మేనేజర్ సీఐ వినోద్ కుమార్ , ఐజీ సీసీ రాఘవ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తర్లుపాడులో 'స్కై ఐ ప్రకాశం ప్రాజెక్ట్'లో డ్రోన్ సర్వైలెన్స్

**పెన్ పవర్ తర్లుపాడు నవంబర్ 7**

ప్రకాశం జిల్లా ప్రజల భద్రత, నేర నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తర్లుపాడు పట్టణంలో పోలీసులు డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించారు. తర్లుపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. బ్రాహ్మానాయుడు ఆధ్వర్యంలో ఈ 'విజిబుల్ పోలీసింగ్' మరియు ట్రాఫిక్ పర్యవేక్షణ కార్యక్రమం జరిగింది. భాగం ప్రజల రాకపోకలను పర్యవేక్షించడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, నేరాలను నియంత్రించడం, మరియు భద్రతా చర్యలను పటిష్టం చేయడం. ఈ డ్రోన్ కెమెరా పర్యవేక్షణనులో భాగంగా చేపట్టారు. ఎస్ఐ బ్రాహ్మానాయుడు మాట్లాడుతూ, డ్రోన్ పర్యవేక్షణ ద్వారా పట్టణంలోని ప్రతి మూలనా పోలీసింగ్ బలం పెరుగుతుందని, ఇది ప్రజల భద్రతను మరింత మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సూర్య, కానిస్టేబుల్స్ శివరామ్, మహేష్ సింగ్, రఘు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఏన్ జి రంగా 125 జయంతి సందర్భంగా ఆచార్య ఎన్ జి.రంగా విగ్రహానికి పూలమాలలు వేసిన యం పి,ఎమ్మెల్యే



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 7**

ఏన్ జి రంగా రైతుల కోసం చేసిన సేవలు అమూల్యమైనవైని బాపట్ల పార్లమెంటు సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఏన్ జి రంగా 125 జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలసి బాపట్ల మండలం అప్పికట్ల గ్రామం నందు యన్ జి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, యం పి. ఈ సందర్భంగా ఎంపీ మీడియా తో మాట్లాడుతూ 1900 నవంబర్ 7 నిండ్రబ్రోలు గ్రామంలో జన్మించారు.బాపట్ల పార్లమెంట్ మరియు శాసన సభ్యులు గా ఎంజీ రంగా పనిచేయడం జరిగిందని తెలిపారు, లోక్ సభ,రాజ్యసభ లలో ఒక గొప్ప యం పి గా ఉన్నారని తెలిపారు. మహ్మత గాంధీతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలకులపై పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. ఆచార్య ఎన్ జి.రంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,పార్లమెంట్ సభ్యుడు మరియు రైతు నాయకుడు, రైతు ఉద్యమపితమహుడుగా ప్రసిద్ధి చెందారు. రైతులకు రంగా చేసిన సేవల గుర్తు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యన్ జి రంగా పేరుతో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరుగిందని తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 7**

ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తుమన్నారు. కంటి పరీక్షలతో పాటు బిపి, షుగర్, రక్త పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించనున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచిత శస్త్రచికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.

## నిరుపేద గిరిజనులకు మానవతా శాఖ కర్లపాలెం చేయూత

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 7**

ఆలపాటి సేవలు అభినందనీయమని కర్లపాలెం మానవత శాఖ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకటసుబ్బారావు అన్నారు. శుక్రవారం స్థానిక కొత్త నందాయపాలెం లో గిరిజన కాలనీలో ఉన్న 20 మంది గిరిజన కుటుంబాలకు ఆలపాటి వెంకటరమణ జన్మదిన సందర్భంగా ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఇన కొల్లు పోలీస్ రావు మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి అందరు కృషి చేయాలని అన్నారు. పది తరాల పేదరికం విద్య పోగొడుతుంది అందరూ పిల్లలను జాగ్రత్తగా చదివించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి వెంకటరమణ ,అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు బేతాళము నాగరాజు,కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబు , డైరెక్టర్ పోలీసు రావు, కూ నం మోహిని లక్ష్మి సందీప్, ఎం కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నిర్వహించిన వందేమాతరం 150 సమూహం గానని కార్యక్రమాన్ని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నిర్వహించాను

### ప్రభుత్వం నిబంధన మేరకు ఉదయం 10 గంటలకు వందేమాతరం 150వ సంవత్సరాలుసందర్భంగా కార్యక్రమం నిర్వహించారు








**కారంపూడి, పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07**

పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వందేమాతరం 150 సంవత్సరాలు సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కి అతిథిగా మండల తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ గంట శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రవికుమార్.ఈ కార్యక్రమం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా మండల తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ విద్యార్థులతో వందే మాతరం" కేవలం ఒక పాట కాదు - అది భారతదేశ స్వాతంత్ర్యానికి ప్రేరణగా నిలిచిన ఒక మంత్రం. ఇది మన మాతృభూమి పట్ల మన ప్రేమకు, గౌరవానికి ప్రతీక. 150 సంవత్సరాల తర్వాత కూడా, ఈ గీతం మన గుండెల్లో దేశభక్తి జ్యోతిని వెలిగిస్తుంది విద్యార్థులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ వందేమాతరం భారతదేశ జాతీయ గేయం ఈ గీతాన్ని ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన మొదట సంస్కృతం మరియు కొంత బాంగ్లా భాషలో రచించారు. ఇది 1882 లో పబ్లిష్ చేయబడిన ఆయన రాసిన 'ఆనందమఠ్' నవలలో భాగం. "వందే మాతరం" అంటే "ఓ తల్లీ! నీకు నమస్కారాలు" అని అర్థం. ఈ గీతం మాతృభూమిని పూజించే భావనను ప్రతిబింబిస్తుంది తెలిపారు. కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మరి అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం రణన్నినాదంగా మారి, దేశభక్తిని, జాతీయ భావాన్ని ప్రజలలో పెంపొందించింది. లక్షలాది మంది భారతీయులను ఉద్యమం వైపు నడిపించడంలో కీలకగా సాగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిస్టర్ బినోమా మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్‌పాలెంలో శానిటేషన్ పనులపై ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పరిశీలన





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం నాడు క్రిస్టియన్ పాలెం ప్రాంతంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. అక్కడి డ్రైనేజీల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారం కోసం వెంటనే శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి ప్రాంత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి పరిశీలనలో భాగమయ్యారు.

## నరసరావుపేట పట్టణంలోని స్వాతి షాపింగ్ మాల్‌లో అగ్నిప్రమాదం

### టూ టౌన్ సీఐ సిబ్బందితో కలిసి వేగవంతమైన చర్యలు.






**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07**

నరసరావుపేట పట్టణంలోని స్వాతి షాపింగ్ మాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగిన సమాచారంతో టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. ప్రభాకర్ సిబ్బందితో కలిసి వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందితో సమన్వయం చేస్తూ మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రాణాల సైతం లెక్కచేయకుండా వేగంగా స్పందించి మంటలు మరింతగా వ్యాపించకుండా చర్యలు తీసుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. సీఐ ప్రభాకర్ ధైర్యసాహసంతో వ్యవహరించారని, ఆయన తక్షణ చర్యలు తీసుకోకపోతే భారీ నష్టం సంభవించేదని అక్కడి ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన.. రాయపాటి సాయి కృష్ణ..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07**

గుంటూరులోని ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన ఎన్జి రంగా గారి 125వ జయంతి వేడుకలకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని గుంటూరులో హెలీప్యాడ్ వద్ద జిల్లా శాసనసభ్యులు ఉన్నత స్థాయి అధికారులతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ.



## సమాధుల తోటల్లో సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

### - తక్షణ పరిష్కారం చర్యలు ప్రారంభం





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07**

నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్ పరిధిలోని స్వర్గపురి, రావిపాడు రోడ్, స్వర్గపురి-2, ముస్లిం కబరస్థాన్, క్రిస్టియన్ సమాధుల తోట ప్రాంతాలను శుక్రవారం నాడు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో అయన మాట్లాడి ప్రస్తుత పరిస్థితులు, సమస్యలు తెలుసుకున్నారు. సమాధుల వద్ద ఉన్న మౌలిక సదుపాయాల లోపాలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ ప్రాంతాలను పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. 2019లో టిడిపి హయాంలో డాక్టర్" కోడెల. శివప్రసాదరావు స్మశానాలకు ఆధునిక రూపురేఖలు ఇచ్చారని, కానీ తర్వాత కాలంలో వాటి పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించబడిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. మొన్న కురిసిన తుఫాన్ కారణంగా సమాధుల తోట పరిసరాల్లో నీరు నిలిచిపోవడం జరిగింది. వర్షం ఆగిన వెంటనే అధికారులు స్పందించి జెసిబి ల సాయంతో నీటిని తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టారన్నారు. ప్రజల సమస్యలపై బురదజల్లే ప్రయత్నాలు చేసే వారు తమ బలహీనతలను బయటపెడుతున్నారు. అని హితవు పలికారు ప్రజలు కు నిజాలు బాగా తెలుసుఅన్నారు. ఇప్పటికైనా బురదజల్లే ప్రయత్నాలు మానుకొని బుద్ధిగా ఉండాలి అని హెచ్చరించారు లేకపోతే ప్రజలే మీకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూటమి నాయకులు సంఘ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్జీ రంగా జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో.. ఎమ్మెల్యే నసీర్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07.**

ఎన్జీ రంగా జయంతి సందర్భంగా శుక్రవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన ఉత్సవాలకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ హాజరయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాజ్యాంగ ఆధునిక రాజ్యాంగ విలువలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా మట్టిలో పుట్టిన మాణిక్యం ఎన్జీ రంగా అని కొనియాడారు. మట్టి పరిమళాన్ని మనసుతో ఆలకించి రైతాంగం తరపున ఉద్యమాలు చేసిన నాయకుడని పేర్కొన్నారు. ఎన్జీ రంగా స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి సాధించే విధంగా చర్యలు చేపట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొన్న ఎన్జీరంగా రాజకీయాలనూ విలువలతో చేశారని చెప్పారు. కోటపై ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, ఇన్ పుట్ సబ్సిడీ వంటివి అందిస్తున్నామని పేర్కొన్నారు.

## యడ్లపాడు మండలంలో స్వర్ణముఖి పెట్రోల్ బంక్ ప్రారంభం..

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 07 :**

యడ్లపాడు : మండలంలోని బోయపాలెం గ్రామం హైవే రోడ్డుపై నూతనంగా నిర్మితమైన స్వర్ణముఖి పెట్రోలియం (పెట్రోల్ బంక్) శుక్రవారం నాడు ప్రారంభమైంది. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం పెట్రోల్ బంక్ పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు క్వాలిటీ, క్వాంటిటీ విషయంలో రాజీ పడకుండా కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని యజమానులను సూచించారు. మంచి నాణ్యతను కాపాడితే, ఎక్కడి నుంచి అయినా వినియోగదారులు వచ్చి ఇంధనం కొనుగోలు చేస్తారని వారు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పెట్రోల్ బంక్ యజమానులు భారతీ రాజా, శివనాగమోహన్ రావు, వెంకటాచలం, గంగాధర్ రావు, రావూరి నాగేశ్వరరావులను ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ళ సుబ్బారావు, గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి సాంబశివరావు, పమిడి శ్రీనివాస్, మండెపూడి శ్రీను, ఆలోకం శ్రీను, మాకినేని కృష్ణమూర్తి, నంబూరి శివరామకృష్ణ, ఆలోకం భూషయ్య తదితరులు పాల్గొన్నారు.









## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ప్రొడిజీ విద్యార్థి ఎంపిక

### ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో బంగారు పతకం కైవసం చేసుకున్న నక్కల కౌషిక్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 7**

క్రమశిక్షణతో ఉంటూ ఉత్తమ శిక్షణ తీసుకొని ఉమ్మడి జిల్లాస్థాయి యోగా పోటీలలో విశిష్ట ప్రతిభ కనబరిచి నక్కల కౌషిక్ బంగారు పతకం సాధించి ప్రొడిజీ విద్యాలయ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చాడని ప్రిన్సిపల్ బ్రజేష్ కానూన్గో అన్నారు. రావెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల నాల్గవ తేదీన జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 విభాగమ్ యోగా పోటీలలో నక్కల కౌషిక్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారన్నారు నక్కల కౌషిక్ కు బంగారు పతకాన్ని మెమెంటో ను యోగా గురూజీ స్వాత్మ రామస్వామి,మల్లిఖార్జున్ గురూజీ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డిలు అందచేసి అభినందించారు కౌషిక్ ను ప్రొడిజి విద్యాలయ ప్రాంగణం లో శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేసి ప్రిన్సిపల్ బ్రజేష్ కానూంగో డైరెక్టర్లు మాచబత్తిని శ్రీనివాస రావు ,చింతకాయల పార్థసారథి,పెదమల్లు ఉదయ చంద్ర రావు,ఉపాధ్యాయులు అభినందించారు నక్కల కౌషిక్ ను బంగారు పతకం మెడల్ తో సత్కరిస్తున్న గురూజీలు స్వాత్మ రామస్వామి మల్లిఖార్జున్ గురూజీలు పిడి శ్రీనివాస రెడ్డిలు.

## దేశభక్తి భావంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలో స్ఫూర్తిగా వందేమాతర గీతం నిలిచింది..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 07.**

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హేని క్రిస్టిన పేర్కొన్నారు వందేమాతరం గీతం ఆలపించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సమావేశానికి ఏవో రత్నబాబు అధ్యక్షత వహించారు ముందుగా మహాత్మా గాంధీ బకింగ్ చంద్ చటర్జీ చిత్రపటాలకు నివాళులర్పించారు చైర్పర్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్వాతంత్ర సమరంలో వందే మాతర గీతానికి ప్రత్యేకత ఉందన్నారు బ్రిటిష్ వారికి వందేమాతరం గీతంతో సమాధానం తెలిపారని చెప్పారు సీఈఓ జ్యోతి బస్సు మాట్లాడుతూ జాతిని ఏకతాటిపైకి తెచ్చి ప్రజల్లో దేశభక్తి భావాన్ని వందేమాతర గీతం పెంపొందించింది అని తెలిపారు ఇది ప్రజలకు మంచి ప్రేరణగా నిలిచిందన్నారు సమావేశంలో అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఈవెంట్లతో మెరిసిపోనున్న విశాఖ

**విశాఖపట్టణం, నవంబర్ 7 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ ఇప్పుడు అంతర్జాతీయ ఈవెంట్లకు వేదికగా మారుతోంది. విశాఖ నగరం పలు కీలక అంశాలకు వేదికగా నిలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న పలు వేడుకలకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. దేశ విదేశాల నుంచి అంతర్జాతీయ ప్రముఖులు విశాఖ వస్తున్నారు. అందుకే నిఘా పెంచారు. పటిష్టమైన భద్రత వ్యవస్థను నెలకొల్పుతున్నారు. అదే సమయంలో వచ్చే అతిథులు మంత్ర ముగ్ధులయ్యేలా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సిటీ బ్యూటీఫికేషన్ తో పాటుగా సరికొత్తగా నగరంలోని ప్రముఖ కూడళ్లను తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ విభాగాలన్నీ పూర్తి స్థాయిలో పనులు చేయిస్తున్నాయి. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా క%వ%న్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో పెట్టుబడుదారుల సదస్సు జరగబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సమ్మిట్ ను నిర్వహిస్తోంది. ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ లో జరగనున్న ఈ సదస్సు దేశంలోని ప్రముఖ వ్యాపార వేత్తలతో పాటుగా అంతర్జాతీయ స్థాయి వ్యాపార దిగ్గజాలు, వాణిజ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం ఉంది. దాదాపుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా సమ్మట్ నిర్వహిస్తుండటంతో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు, నగర సుందరీకరణ పనలు చేపడుతున్నారు. నారా లోకేష్ స్వయంగా ఏర్పాట్లను చూసుకుంటున్నారు.భారత నావికాదళానికి అత్యంత కీలకమైన విశాఖ కేంద్రంగా ఉన్న తూర్పు నావికాదళం దేశ రక్షణకు సంబంధించిన ప్రతిష్టాత్మక వేడుకలను విశాఖలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2026 ఫిబ్రవరి 15 నుంచి 25 వరకు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ ఆర్) జరగనుంది. పలు ప్రపంచ దేశాలకు చెందిన నావికాదళాలు ఈ వేడుకలకు హాజరై తమ నౌకాదళ అస్త్రాలు, ఆయుధ సంపత్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శించబోతున్నాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా హాజరుకానున్నారు. అలాగే మన నౌకాదళానికి చెందిన ఐఎన్ ఎస్ విక్రాంత్ జలాంతర్గామి నుంచి ఆయుధ సంపత్తిని రాష్ట్రపతి పరిశీలిస్తారు.మిలాన్ పేరిట నౌకాదళానికి చెందిన మరో కీలక వేడుకకు కూడా విశాఖ ఆతిధ్యం ఇవ్వబోతోంది. పలు దేశాలకు చెందిన నౌకాదళాలు, కోస్టు గార్డులు మిలాన్ వేడుకలకు హాజరుకానున్నాయి. సాగర తీరంలో తమ విన్యాసాలను ఈ మిలాన్ లో భాగంగా ప్రదర్శించబోతున్నాయి. సిటీ పరేడ్ అత్యంత ఆకర్షణగా నిలబోతోంది. అలాగే భారత నావికాదళం ఆధ్వర్యంలో పలు దేశాలకు నేవీ అధిపతులు సదస్సు కూడా జరగనుంది. పలు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకోవడం, పరస్పరం సమాచారం అందిపుచ్చుకోవడం, పకడ్బందీ భద్రతపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇలా అంతర్జాతీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన సదస్సులకు విశాఖ వేదిక కావడంతో అంతర్జాతీయంగా పేరు మార్మోగనుంది.

# రాయలసీమలో రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు

**తిరుపతి, నవంబర్ 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ సిద్ధమైంది. పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టనుంది. త్వరలో విశాఖపట్నంలో జరగనున్న సీసీఐ భాగస్వామ్య సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వం, కంపెనీ మధ్య అవగాహన ఒప్పంద కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 77 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రానుంది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో.. రూ.22,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా 7000 మందికి, పరోక్షంగా 70 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అంచనా. కాగా, విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న సీసీఐ భాగస్వామ్య సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాల్లో.. 1,750 మెగావాట్ల సోలార్/ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ , సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టెండర్లలో భాగంగా ఎస్ఏఈఎల్ ఈ ప్రాజెక్టులు చేపడుతోంది. పరిశ్రమలు, డేటా సెంటర్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం లక్ష్యంగా వీటిని నిర్మిస్తున్నారు. అంతేకాకుండా 200 మెగావాట్ల బయోమాస్ ప్రాజెక్టును చేపడుతున్నారు. అందులో భాగంగా 25 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పలు బయోమాస్ ప్లాంట్లను నిర్మిస్తారు. వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.అంతేకాకుండా, రూ. 3000 కోట్లతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకోవచ్చు. మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను, ఎగుమతులను బలోపేతం చేసేందుకు రూ.4000 కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. కాగా, తమ కంపెనీ ఇప్పటికే ఏపీలో రూ. 3,200 కోట్లు పెట్టుబడులు చేసినట్లు ఎస్ఏఈఎల్ తెలిపింది. 9 నెలల్లో 600 మెగావాట్ల సామర్థ్యాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపింది.కాగా, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు, గ్రీన్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ అభివృద్ధి చేసేందుకు రూ.20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవల హిందూజా గ్రూప్ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే.తర్వాత శుద్ధ ఇంధనం (క్లీన్ ఎనర్జీ) రంగంలో ఏపీకి భారీ పెట్టుబడులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%=జుజ%) రూ.7,500 కోట్ల నిధులు మంజూరు చేసింది. మొత్తం రూ.9,910 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. అందులో భాగంగా 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తితో.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా, ఇప్పటివరకు ఒక ప్రైవేట్ ప్రాజెక్టుకు ఆర్ఈసీ.. ఇంత భారీ మొత్తంలో నిధులు ఇవ్వడం ఇదే మొదటిసారి అని అధికార వర్గాలు వెల్లడించాయి.

# గ్రామ సచివాలయాలు కాదు ఇక విజన్ యూనిట్స్ -

**విజయవాడ, నవంబర్ 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు గ్రామ సచివాలయాల పేరును 'విజన్ యూనిట్స్'గా మారుస్తున్నట్లుగా ప్రకటించారు. ఇక నుంచి ఈ యూనిట్లు ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందించే కేంద్రాలుగా రూపొందుతాయని ప్రకటించారు. రాష్ట్రంలోని 13,326 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. ఈ మార్పు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా వచ్చిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047'కు అనుగుణంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతిలో డేటా డ్రివెన్ గవర్నెన్స్ పై జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. గ్రామ సచివాలయాలను మరింత ఎఫెక్టివ్‌గా మార్చాల్సి ఉందని.. చంద్రబాబు భావిస్తున్నారు. ఇక నుంచి వీటిని 'విజన్ యూనిట్స్'గా పిలుస్తామని.. ఇవి ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా, గ్రామీణ వికాసానికి విజనరీ ప్లాన్‌లు రూపొందించే యూనిట్లుగా పనిచేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను జగన్ సీఎంగా ఉన్నప్పుడు తీసుకు వచ్చారు. ప్రతి రెండు వేల మందికి ఓ సచివాలయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒక్కో దాంట్లో పదమూడు మంది సిబ్బందిని నియమించారు. పంచాయతీ కార్యాలయాలు చేయాల్సిన పనులన్నీ గ్రామ, వార్డు సచివాలయాలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో సిబ్బందికి పని ఉండటం కష్టమయింది. నియామకాలపైనా ఎన్నో వివాదాలు వచ్చాయి. ప్రభుత్వం మారిన తరవాత సచివాలయ ఉద్యోగుల్ని ఎక్కువగా ఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై కసరత్తు జరిపారు. వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. కొంత మందితో పెన్షన్లు పంపిణీ చేయిస్తున్నారు. మిగిలిన వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని.. మొత్తం వ్యవస్థను సంస్కరించాలని నిర్ణయించారు. అందుకే విజన్ యూనిట్స్ గా మార్చాలని డిసైడయ్యారు.

# రాజకీయాలకు దూరంగా తమిళ సినిమాలకు దగ్గరగా...

**విజయవాడ, నవంబర్ 7, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముద్ర సంపాదించుకున్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా. కానీ ఇటీవల ఏపీ రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు. తాడేపల్లి వైపు కూడా రావడం మానేశారు. సొంత నియోజకవర్గ నగరిలో అప్పుడప్పుడు హడావిడి చేస్తున్నారు. రికార్డింగ్ వీడియోలను మీడియాకు విడుదల చేసి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. అది కూడా ఏదో ఒక ప్రత్యేక సందర్భంలోనే. అయితే రాజకీయాలను క్రమేపి విడిచి పెట్టాలన్న ఆలోచనలో రోజా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తెలుగు నాట ఉండకుండా.. తమిళనాడులో సెటిలై పోవాలన్న ఆలోచనలో ఆమె ఉన్నట్లు సమాచారం. తమిళ సినీ పరిశ్రమలో ఇప్పుడు గట్టి అవకాశాల కోసం రోజా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.మాజీ మంత్రి రోజా ఇటీవల మీడియాలో కూడా కనిపించడం లేదు. అయితే వైసిపి నాయకత్వం ఆమెను వద్దనుకుందా? లేకుంటే ఆమె బయటకు వెళ్లిపోయిందా అన్నది తెలియడం లేదు. ఎందుకంటే అప్పుడప్పుడు కూటమి ప్రభుత్వంపై రోజా విమర్శలు చేస్తూనే ఉన్నారు. అయితే రోజా లాంటి నేతలు ఉంటే తాము పార్టీలో ఉండలేమని కొంతమంది వైసీపీ సీనియర్లు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అందుకే వెనువెంటనే శ్యామలాన్ని తీసుకొచ్చి అధికార ప్రతినిధిని చేసినట్లు ప్రచారం సాగుతోంది. కేవలం రోజాకు మాత్రం అవసరమైన సమయంలో కంటెంట్ పంపించి మాట్లాడిస్తున్నట్లు సమాచారం. అయితే పొమ్మనలేక ఆమెను పొగ పెట్టినట్లు వైసిపి వర్గాల్లో ప్రచారం సాగుతోంది. రోజా సైతం ఈ సమీక్షలకు హాజరు కావడం లేదు. తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో కూడా పెద్దగా కనిపించడం లేదుతెలుగు చిత్ర పరిశ్రమతో పాటు బుల్లితెరపై ఒక వెలుగు వెలిగారు రోజా. కానీ రాజకీయాల్లో దూకుడు తనం ప్రదర్శించి హుందాతనాన్ని పోగొట్టుకున్నారు. దాని పర్యవసానాలు ఇప్పుడు అనుభవిస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సరైన అవకాశాలు దక్కడం లేదు. అందుకే తమిళ చిత్ర పరిశ్రమపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తాజాగా లెనిన్ పాండియన్ అనే



సినిమాలో రోజా నటిస్తున్నట్లు సమాచారం. అందులో వృద్ధురాలిగా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర దక్కినట్లు తెలుస్తోంది. ఆ పాత్ర సక్సెస్ అయితే ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చే పరిస్థితి ఉంది. హీరోయిన్గా తమిళనాడులో ఒక ఊపు ఊపారు రోజా. కానీ తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు రాజకీయాల్లో ప్రవేశించి రాణించారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని ఆమె గుర్తించినట్లు సమాచారం. ఆమె వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్న వారు కూడా ఉన్నారు. అందుకే సొంత పార్టీలో ప్రత్యర్థులను ఎదుర్కోలేక.. కూటమి దూకుడు తట్టుకోలేక ఏపీ రాజకీయాలను విడిచి పెడుతున్నట్లు తెలుస్తోంది.కూటమి ప్రభుత్వం రోజా విషయంలో దూకుడుగా ఉన్నట్లు ప్రచారం సాగింది. వైసిపి హయాంలో
ఆమె క్రీడల శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీగా అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం ఆరోపణ. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విజిలెన్స్ విచారణ సాగింది. ఆ విచారణ నివేదిక ప్రభుత్వానికి వచ్చింది. రోజా అరెస్టు ఖాయమని ప్రచారం సాగింది. అది మొదలు రోజా ఏపీలో కనిపించకుండా మానేశారు. ఆపై తమిళ చిత్ర పరిశ్రమలో అవకాశాలు దక్కుతుండడంతో.. ఇక రాజకీయాలకు రోజా దూరమవుతారని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# లూలూ గ్రూప్ పై ప్రేమ ఎందుకో...

**విజయవాడ, నవంబర్ 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లూలూ గ్రూప్‌కు విశాఖపట్నం, విజయవాడలో ప్రధాన భూములు లీజ్‌పై అలాట్ చేయడం వెనుక భారీ సబ్సిడీలు, రివర్షన్ క్లాజ్‌లు లేకుండా లీజ్‌లు ఇవ్వడం వంటి నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఇటీవలే అహ్మదాబాద్‌లో 519 కోట్ల రూపాయలకు 16 ఎకరాలు కొన్న లూలూ ఇంటర్నేషనల్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను 'సబ్సిడీ' రూపంలో తక్కువ రేట్‌లో తీసుకుంటూ, విలువైన ఆస్తులను కార్పొరేట్ లాభాలకు మార్చుకుంటోంది. అహ్మదాబాద్‌లోని చంద్‌ఖేడా ప్రాంతంలో లూలూ గ్రూప్ 16.35 ఎకరాల ప్రధాన భూమిని 519.41 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఈ డీల్ అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో జరిగింది, ఇక్కడ లూలూ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెట్ రేట్‌లో పూర్తి చెల్లింపు చేసి, రికార్డు స్థాయి 31.16 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ చెల్లించింది. ఈ భూమిపై మెగా మాల్ నిర్మాణం ప్రణాళికలో ఉంది, ఇది గుజరాత్‌లోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఊపునిస్తోంది. ఈ డీల్ ఏపీలో జరుగుతున్న అలాట్‌మెంట్‌లతో పోల్చితే పూర్తి భిన్నంగా ఉంది. అహ్మదాబాద్‌లో ప్రభుత్వ సబ్సిడీలు లేకుండా, పూర్తి మార్కెట్ విలువతో కొనుగోలు చేసిన లూలూ, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను తక్కువ రేట్‌లో లీజ్‌పై తీసుకుని, "సబ్సిడీ"లా మార్చుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 జులైలో జారీ చేసిన %+ూ 137 ,,,, +ూ% 45 ప్రకారం, విశాఖపట్నంలో 13.74 ఎకరాలు, విజయవాడలో 4.15 ఎకరాలు ఆర్టీసీ భూములను లూలూ గ్రూప్‌కు లీజ్‌పై అలాట్ చేసింది. విశాఖలో భూములు హార్బర్ పార్క్ సమీపంలో, బీచ్ వద్ద ఉన్న ప్రధాన ప్రదేశాల్లో ఉన్నాయి. విలువ సుమారు 2,000 కోట్ల రూపాయలు ఉంటుంది. ఆంధ్రా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2024-29 ప్రకారం, 65 సంవత్సరాల లీజ్ (మరో 33 సంవత్సరాలు పొడిగించుకోవచ్చు) ఇచ్చారు, కానీ రివర్షన్ క్లాజ్ (ప్రాజెక్ట్ ఫెయిల్ అయితే భూమి తిరిగి ప్రభుత్వానికి) లేకపోవడం, తక్కువ రేట్ లో ఇవ్వడం వంటి అంశాలు వివాదానికి కారణమయ్యాయి. విజయవాడలో మాల్ ప్రాజెక్టుకు 1,222 కోట్ల పెట్టుబడి ప్రకటించినప్పటికీ, భూమి అలాట్‌మెంట్‌లో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజలు, రైతు సంఘాలు నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు 10,000 ఉద్యోగాలు సృష్టిస్తాయని ప్రభుత్వం చెప్పినా ఆ ఉద్యోగాలు ఎవరికిస్తారన్నదానిపైనా విమర్శలు ఉన్నాయి. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు ఈ ల్యాండ్ అలాట్‌మెంట్ ను వ్యతిరేకిస్తున్నాయి. విజయవాడ భూమిని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్లు %+ూ% 137ను వ్యతిరేకిస్తూ, భూములు మాల్‌లకు మార్చడం వల్ల పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ బలహీనపడుతుందని హెచ్చరించాయి. సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు విజగ్‌లో 14 ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌ను ఉచితంగా ఇవ్వడాన్ని "ప్రభుత్వ అనైతికత"గా అభివర్ణించాయి. "లూలూ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ ఇస్తాయి" అని ప్రభుత్వం వాదిస్తోంది. అహ్మదాబాద్‌లో మార్కెట్ రేట్‌లో పెట్టుబడి చేసిన లూలూ, ఏపీలో సబ్సిడీలతో భూములు తీసుకోవడం వల్ల "డబుల్ స్టాండర్డ్" ఆరోపణలు ఎదుర్కొంటోంది. వైసీపీ, సీపీఎలులు రద్దు డిమాండ్ చేస్తుంటే,టీడీపీ ప్రభుత్వం "ఉద్యోగాలు, పెట్టుబడి"ని హైలైట్ చేస్తోంది. పరిశ్రమలకు అంటే సరే..కానీ మాల్స్ కు కూడా భూమిని ఎందుకు సబ్సిడీకి ఇవ్వాలన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇప్పుడు బడా కంపెనీలు విశాఖకు వస్తున్నందున.. ఆ భూమిని వేలం వేస్తే.. కంపెనీలు కొనుగోలు చేసి పెద్ద మాల్స్ నిర్మిస్తాయని అంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటికి సమాధానం చెప్పకపోతే.. లూలుతో కుమ్మక్కయ్యారని ప్రజలు అనుకునే అవకాశం ఉంది.

# 25 లక్షలకుపైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు



**శ్రీకాకుళం, నవంబర్ 7, పెన్ పవర్:** ఏపీలో తాగునీటి కష్టాలు తీరనున్నాయి. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కేంద్రం చేపట్టిన జల్ జీవన్ మిషన్‌లో ఆగిపోయిన పనులను పూర్తి చేసేందుకు.. కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి రూ. 10వేల కోట్ల రుణం తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ విషయంపై బ్యాంకు అధికారులతో ఏపీ ప్రభుత్వం ప్రతినిధులు చర్చలు జరిపారు. దీంతో రుణం ఇచ్చేందుకు బ్యాంకు అంగీకరించింది. లోన్ మొత్తాన్ని మూడు విడతల్లో విడుదల చేస్తామని బ్యాంకు ప్రాథమికంగా తెలిపింది. అయితే ఈ రుణానికి సంబంధించిన ప్రతిపాదనలు బ్యాంకు టెక్నికల్ ఫీజిబిలిటీ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. ఆ కమిటీ ఆమోదిస్తే.. ఈ నెల చివర్లో లోన్ మంజూరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.తాగునీటి కుళాయి కనెక్షన్ ప్రాజెక్టు డీపీఆర్‌కు ఆమోదం లభించిన తర్వాతే ఈ నిధులు మంజూరు కానున్నాయి. ప్రజలకు మంచినీరు సరఫరా చేసేందుకు గత ప్రభుత్వంలో బోరు బావుల నుంచి నీరు సేకరించేవారు. అయితే వేసవిలో భూగర్భజలాలు అడుగంటినప్పుడు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కూటమి ప్రభుత్వం గుర్తించింది. అందుకే ప్రణాళికలు మార్చి.. నదులు, జలాశయాల నుంచి నీరు సేకరించేలా.. వాటిని కుళాయిల ద్వారా ప్రజలకు రక్షిత మంచినీరు ఏడాది పొడవునా అందించేలా రూ.84,500 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేయించింది. ఈ డీపీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభిస్తేనే %చీుదీఖీ×ణ% రుణం మంజూరు చేస్తుంది.జల్జీవన్ మిషన్‌లో భాగంగా... కేంద్ర ప్రభుత్వం మొదట ఆమోదించిన రూ.27వేల కోట్ల ప్రాజెక్టును పూర్తి చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. రాష్ట్రం వాటా నిధులు సరిగా కేటాయించలేదని.. 2019-24 మధ్య రూ. 4 వేల కోట్లకు మించి వినియోగించుకోలేదని ఆరోపించింది. పనులు కూడా అరకొరగా చేపట్టిన కారణంగా.. తాగునీటి సరఫరా చేయలేకపోయిందని చెబుతోంది. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను తాము పూర్తి చేయడంపై దృష్టి సారించామని వెల్లడించింది. అందులో భాగంగా పెండింగ్‌లో ఉన్న రూ. 23 వేల కోట్ల విలువైన పనులు పూర్తిచేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న కేంద్రప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపింది.మొత్తం రూ. 23 వేల కోట్లలో... రుణం ద్వారా రూ. 10 వేల కోట్లు ఏపీ ప్రభుత్వం తమ వాటా కింద సమకూర్చుతోంది. మిగతా రూ. 13 వేల కోట్లు కేంద్రం ఇవ్వనుంది. పెండింగ్ పనులను వచ్చే రెండు, మూడేళ్లలో పూర్తిచేసి.. 25 లక్షలకుపైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీకాకుళం, అనకాపల్లి, పల్నాడు, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విజయనగరం, కర్నూలు, అనంతపురం వంటి వెనుకబడిన జిల్లాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది.

# సెంచరీతో జురెల్ ఒంటరి పోరాటం.. సౌతాఫ్రికాతో తొలి టెస్టులో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ఛాన్స్!



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ధృవ్ జురెల్ ప్రస్తుతం సూపర్ ఫామ్ తో దూసుకెళ్తున్నారు. ఇటీవలే వెస్టిండీస్ తో జరిగిన తొలి టెస్టులో సెంచరీ చేసి సత్తా చాటిన ఈ వికెట్ కీపర్.. గురువారం (నవంబర్ 6) సౌతాఫ్రికా-ఏ తో జరిగిన మ్యాచ్ లో సెంచరీతో దుమ్ములేపాడు. జట్టు మొత్తం విఫలమైనా ఒక్కడే సెంచరీతో పోరాడి జట్టును ఆదుకున్నాడు. 175 బంతుల్లో 132 పరుగులు చేసి జట్టు మొత్తం స్కోర్ లో సగం పరుగులు చేశాడు. జురెల్ ఇన్నింగ్స్ తో తొలి ఇన్నింగ్స్ లో ఇండియా-ఏ 255 పరుగులకు ఆలౌటైంది. జురెల్ సెంచరీతో భారత ప్లేయింగ్ 11 లో చోటు దాదాపు కన్ఫర్మ్ అయింది.

సౌతాఫ్రికాతో నవంబర్ 14 నుంచి జరగబోయే తొలి టెస్టులో వికెట్ కీపర్ గా కాకుండా స్పెషలిస్ట్ బ్యాటర్ గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. వెస్టిండీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్ కు పంత్ గాయం కారణంగా అందుబాటులో లేకపోవడంతో జురెల్ తుది జట్టులో స్థానం సంపాదించి తనను తాను నిరూపించుకున్నాడు. పంత్ గాయం ఉంచి కోలుకొని సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ కు ఎంపిక కావడంతో జురెల్ మరోసారి బెంచ్ కు పరిమితమనుకున్నారు. అయితే సూపర్ ఫామ్ లో ఉండడంతో జురెల్ మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. మరో టీమిండియా యాజమాన్యం ఏం చేస్తుందో చూడాలి.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే సౌతాఫ్రికా - ఎతో గురువారం ప్రారంభమైన రెండో అనధికార టెస్ట్‌లో ఇండియా టాప్ ఆర్డర్ ఫెయిలైంది. ధ్రువ్ జురెల్ (132 నాటౌట్) సెంచరీతో చెలరేగినా.. మిగతా బ్యాటర్లు నిరాశపర్చడంతో భారీ స్కోరు చేయలేకపోయింది. దీంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇండియా - ఎ తొలి ఇన్నింగ్స్‌లో 77.1 ఓవర్లలో 255 రన్స్‌కు ఆలౌటైంది. ఆరంభం నుంచి సఫారీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. టియాన్ వాన్ వురెన్ (4/52), షెపో మోరెకి (2/52), ప్రేనేలన్ సుబ్రాయెన్ (2/73) వరుస విరామాల్లో వికెట్లు తీసి ఇండియా స్కోరు బోర్డును అడ్డుకున్నారు.ఓపెనర్లు

కేఎల్ రాహుల్ (19), అభిమన్యు ఈశ్వరన్ (0), సాయి సుదర్శన్ (17), దేవదత్ పడిక్కల్ (5), కెప్టెన్ రిషబ్ పంత్ (24) నిరాశపర్చారు. 86/5తో కష్టాల్లో పడిన ఇండియా ఇన్నింగ్స్‌ను జురెల్ సెంచరీతో నిలబెట్టాడు. కానీ రెండో ఎండ్‌లో అతనికి సరైన సహకారం దక్కలేదు. హర్ష్ దూబే (14), ఆకాశ్ దీప్ (0) ఫెయిలయ్యారు. ఈ దశలో కుల్దీప్ యాదవ్ (20) మెల్లగా ఆడి ఎనిమిదో వికెట్‌కు 79 రన్స్ జోడించడంతో ఇన్నింగ్స్ కాస్త కోలుకుంది. కానీ కుల్దీప్ ఔటైన తర్వాత సిరాజ్ (15), ప్రసిధ్ కృష్ణ (0) వెంటవెంటనే వెనుదిరగడంతో ఇండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా 221 పరుగులకు ఆలౌటైంది.

# రేపటితో (నవంబర్ 8) ఆస్ట్రేలియా టూర్‌కు ముగింపు.. టీమిండియా నెక్స్ట్ షెడ్యూల్ ఇదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ టూర్ లో భాగంగా మొదట మూడు వన్డేలు ఆడిన టీమిండియా 1-2 తేడాతో సిరీస్ కోల్పోయింది. ప్రస్తుతం టీ20 క్రికెట్ ఆడుతున్న మన జట్టు 2-1 ఆధిక్యంలో నిలిచారు. శనివారం (నవంబర్ 8) చివరి టీ20లో గెలిస్తే సిరీస్ 3-1 తేడాతో గెలుచుకోవచ్చు. ఒకవేళ ఓడిపోతే 2-2 తో సిరీస్ సమం అవుతుంది. ఆస్ట్రేలియాతో టూర్ ముగిసిన తర్వాత భారత క్రికెట్ జట్టు ఆడబోయే తదుపరి సిరీస్ పై ఆసక్తి నెలకొంది. 2025 సంవత్సరం ముగియడానికి రెండు నెలల సమయం ఉంది. ఈ రెండు నెలల్లో టీమిండియా క్రికెట్ షెడ్యూల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం.



**సౌతాఫ్రికాతో మూడు ఫార్మాట్ లు:**

ఆస్ట్రేలియాతో సిరీస్ ముగిశాక వారం గ్యాప్ లో ఇండియా సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ ఆడనుంది. సౌతాఫ్రికా మూడు ఫార్మాట్ లు ఆడడానికి ఇండియాలో పర్యటిస్తుంది. మూడు ఫార్మాట్ లలో టీమిండియా.. సౌతాఫ్రికాతో తలపడనుంది. ఈ సుదీర్ఘ టూర్ లో సౌతాఫ్రికాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. నవంబర్ 14 నుంచి 18 వరకు తొలి టెస్ట్ న్యూఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో.. నవంబర్ 22 నుంచి 26 వరకు గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో రెండో టెస్ట్ జరుగుతుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం ఇరు జట్ల స్క్వాడ్ లను ప్రకటించారు. టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత ఇండియా మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్ కోసం టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ భారత జట్టులో చేరనున్నారు. వీరిద్దరూ ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. నవంబర్ 30 న తొలి వన్డే.. డిసెంబర్ 3 న రెండో వన్డే.. డిసెంబర్ 6 న మూడో వన్డే జరుగుతుంది. తొలి మూడు వన్డేలకు వరుసగా రాంచీ, రాయ్‌పూర్,విశాఖపట్నం ఆతిథ్యమిస్తాయి. వన్డే మ్యాచ్ లు మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతాయి. డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు మొత్తం 5 టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. డిసెంబర్ 9 న కటక్ వేదికగా తొలి టీ20.. డిసెంబర్ 11 న్యూ చండీగఢ్ వేదికగా రెండో టీ20.. డిసెంబర్ 14 న ధర్మశాల వేదికగా మూడో టీ20.. డిసెంబర్ 17 న లక్నో వేదికగా నాలుగో టీ20.. డిసెంబర్ 19న అహ్మదాబాద్ లో ఐదో టీ20 జరుగుతాయి. టీ20 మ్యాచ్ లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి.

# ఐపీఎల్ 2026కి ధోనీ సిద్ధం.. కన్ఫర్మ్ చేసిన CSK సీఈఓ కాశీ విశ్వనాధ్

**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్, ధోనీ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. %జూఖ% మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ 2026 ఐపీఎల్ ఆడడం కన్ఫర్మ్ అయింది. సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథ్ శుక్రవారం (నవంబర్ 7) న ధోనీ 2026 ఐపీఎల్ ఆడతాడని ధృవీకరించినట్టు క్రిక్ బజ్ కన్ఫర్మ్ చేసింది. "తదుపరి సీజన్‌కు అందుబాటులో ఉంటానని %మీా% మాకు చెప్పారు" అని విశ్వనాథ్ చెప్పారు. ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన తర్వాత ధోనీ 2026 ఐపీఎల్ ఆడతాని చెప్పలేదు. పైగా మోకాలి గాయంతో ఆడడంతో 2026 ఐపీఎల్ ఆడే విషయంలో అనుమానాలు నెలకొన్నాయి. సీఈఓ కాశీ విశ్వనాథ్ క్లారిటీ ఇవ్వడంతో ధోనీ ఐపీఎల్ జర్నీ కొనసాగనుంది.

నవంబర్ 15న రిటెన్షన్ గడువుకు ముందే ట్రేడ్ చర్చలు ప్రారంభమయ్యాయి. ఐపీఎల్ 2-026 సీజన్ కోసం ప్రణాళికలు రూపొందించడానికి చెన్నై సూపర్ కింగ్స్ నవంబర్ 10, 11 తేదీలలో ఒక సమావేశాన్ని నిర్వహించనుంది. %జజూా% కాశీ విశ్వనాథ్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ తో పాటు ధోనీ కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ లో ఋతురాజ్ గాయం కారణంగా టోర్నీ నుంచి మధ్యలోనే తప్పుకోవడంతో మిగిలిన మ్యాచ్ లకు ధోనీ కెప్టెన్సీ చేశాడు. ఐపీఎల్ 2008 లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్న ధోనీ మధ్యలో రెండు సీజన్ (2016,2017)ల పాటు రైజింగ్ పూణే సూపర్‌జెయింట్ తరపున 30 మ్యాచ్ లు ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ధోని పెద్దగా రాణించలేదు. ఈ సీజన్ లో మొత్తం 14 మ్యాచ్‌ల్లో 24.50 సగటుతో 196 పరుగులు చేశాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ.. గత సీజన్ లో రుతురాజ్ గైక్వాడ్ కు CSK కెప్టెన్సీని అప్పగించాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరపున ధోని 248 మ్యాచ్‌లు ఆడి 4,865 పరుగులు చేశాడు.

జట్టును ఏకంగా ఐదు సార్లు ఛాంపియన్స్ గా నిలిపాడు. 2010, 2011, 2018, 2021, 2023లో చెన్నై జట్టు ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై దృష్టి పెట్టింది. రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను చర్చించడానికి త్వరలో మహేంద్ర సింగ్ ధోనీతో ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ త్వరలో సమావేశం కానున్నారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఈ ముగ్గురూ చర్చించనుండగా.. తుది నిర్ణయం చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ లిమిటెడ్

చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసన్ తీసుకుంటారు.ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమైన సంగతి తెలిసిందే. ఈ సీజన్ లో తొలి మ్యాచ్ గెలిచి శుభారంభం చేసిన చెన్నై.. ఆ తర్వాత ఆడిన 9 మ్యాచ్ ల్లో 8 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 14 మ్యాచ్ ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. వచ్చే సీజన్ కోసం మంచి జట్టును తయారు చేస్తాం అని ఐపీఎల్ సమయంలోనే ధోనీ చెప్పాడు.



# రోలెక్స్‌ని జీరోని చేసిన తారక్ కొత్త లుక్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవల రెండు కారణాలతో నిరంతరం చర్చల్లోకొస్తున్నాడు. ఒకటి మారిన అతడి రూపం.. రెండోది కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందస్తున్న డ్రాగన్. అయితే తారక్ మారిన రూపానికి కారణం కూడా డ్రాగన్. ఈ సినిమా కోసం తారక్ తన సర్వస్వాన్ని అర్పిస్తున్నాడు. రేయింబవళ్లు కఠోరంగా మేకోవర్ కోసం శ్రమిస్తున్నాడు. ఇందులో అతడు మాఫియా డాన్‌లకే తాతలా కనిపిస్తాడు! అంటూ ఒకటే గుసగుస వినిపిస్తోంది.

ఏది ఏమైనా తన మేకోవర్ కోసం తారక్ ఎంతగా శ్రమిస్తున్నాడో అతడి వాలకం చెబుతోంది. ఇటీవలి కాలంలో ఎన్టీఆర్ పూర్తిగా సన్నబడిపోయాడు. ముఖాకృతి అనూహ్యంగా మారిపోయింది. ముఖ కవళికల్లో చాలా మార్పు కనిపించింది. అయితే ఇదంతా కఠినమైన డైట్, శారీరక శ్రమ కారణంగా వచ్చిన మార్పు మాత్రమేనని ఫిట్నెస్ ఔత్సాహికులు భావిస్తున్నారు. 6 ప్యాక్, 8 ప్యాక్ వంటివి కావాలంటే దానికోసం కఠిన వ్యాయామం, కఠోరమైన శిక్షణ అవసరం. తిండితో పాటు, నీళ్లను కూడా పరిమితంగా అవసరం మేర మాత్రమే తాగాల్సి ఉంటుంది. అందుకే తారక్ రూపం చూడగానే అభిమానులు కూడా కొంత కంగారు పడిన మాట వాస్తవం. తారక్ మరీ ఇంత సన్నగా మారడంపై కొన్ని సందేహాలు కూడా వ్యక్తమయ్యాయి.అయితే అతడు పూర్తి ఫిట్ గా ఉన్నాడా లేదా? అనేది అభిమానులు తెలుసుకునేందుకు లేటెస్టుగా ఇంటర్నెట్ లో ఒక ప్రూఫ్ లభించింది. ఇది రేర్ ఫోటోగ్రాఫ్. తారక్ లుక్ ని షేపప్ చేస్తూ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ చాలా బిజీగా కనిపించగా, దగ్గరుండి మరీ ప్రశాంత్ నీల్ ప్రతిదీ గైడ్ చేస్తూ కనిపించిన రేర్ ఫోటోగ్రాఫ్ నెట్ లో వైరల్ గా మారుతోంది. దీనిని బట్టి ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ జోడీ లుక్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అర్థమవుతోంది.

ఇప్పుడు మరోసారి తారక్ రూపం ఎలా ఉంటుందో పరిశీలించేందుకు వీడియో రూపంలో మరో ఆధారం అందుబాటులోకి వచ్చింది. ఇది ప్రఖ్యాత %--%రోలెక్స్ వాచ్%--% లేటెస్ట్ వెర్షన్ ప్రచారం కోసం షూట్ చేసిన వీడియో. తారక్ నేరుగా రోలెక్స్ షోరూమ్ కి వెళ్లి యజమానులను అభినందిస్తున్నాడు. అంతేకాదు అతడు తన చేతికి ఒక బ్రాండ్ న్యూ రోలెక్స్ వాచ్ ని ధరించాడు. ఈ వాచ్ ఖరీదు 2 కోట్లు పైమాటే. అయితే ఈ ఎపిసోడ్ లో కూడా రోలెక్స్ కంటే తారక్ రూపమే అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్టీఆర్ చూడటానికి సన్నగా కనిపిస్తున్నా కానీ, అతడి నిజ రూపం ఎలా ఉందో తెలియాలంటే ఓపెన్ బాడీని ప్రదర్శించాలి. అయితే షర్ట్ ఉన్నా కానీ, అతడి బాడీ పూర్తిగా రాటు దేలి షేపప్ అయ్యి కనిపిస్తోంది. ఫిజికల్ గా అతడు ఎలా ఉన్నాడో తెలియాలంటే షర్ట్ విప్పి చూపించాలి. కానీ ఆ పని అతడు తెరపై చేస్తాడేమో కానీ, ఇప్పుడు ఓపెన్ గా చూపించడు. మొత్తానికి తారక్ మేకోవర్ మరోసారి ఇంటర్నెట్ లో పెద్ద డిబేట్ కి తెర తీసింది.తారక్ ని బీస్ట్ మోడ్ లో జ్వలింపజేస్తామని ప్రశాంత్ నీల్ పదే పదే చెబుతున్నాడు. దానికోసం అతడిని తీవ్రంగానే శ్రమ పెడుతున్నాడని అర్థమవుతోంది. ఇక దేవర తర్వాత వార్ 2 షాకిచ్చింది. అందుకే మరో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కోసం తపిస్తున్న తారక్ కూడా ఎక్కడా హార్డ్ వర్క్ విషయంలో తగ్గడం లేదు. ఎన్టీఆర్- నీల్ ప్రాజెక్ట్ %-%డ్రాగన్%-% కోసం మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ ని వెచ్చిస్తున్న సంగతి తెలిసిందే. నాగార్జున కల్ట్ క్లాసిక్ %- శివ%-% రీరిలీజ్ వెనక బృందాన్ని అభినందిస్తూ ఒక వీడియోలో కనిపించినప్పుడు తారక్ కొత్త లుక్ మొదట అందరి దృష్టిని ఆకర్షించింది. అభిమానులు అతడి సన్నని రూపాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఎన్టీఆర్ తన పాత లుక్‌ని, బలాన్ని తిరిగి పొందాలని పలువురు వ్యాఖ్యానించారు. కానీ తారక్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తో తన తదుపరి చిత్రంపైనే ఎక్కువగా ఫోకస్ చేసాడు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com